




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం
శనివారం 9-8-2025 పేజీలు: 17


# ఏసీఏ క్రికెట్ స్టేడియం వేదికగా ఏపీఎల్ సందడి..



- ఘనంగా ఏపీఎల్ సీజన్ -4 ప్రారంభోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిలుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. హీరో వెంకటేష్ హాజరు
- సీజన్ -4 కి హీరో విక్టరీ వెంకటేష్ బ్రాండ్ అంబాసిడర్..
- మొదట టోర్నీ తొలి మ్యాచ్‌లో గా కాకినాడ కింగ్స్ - అమరావతి రాయల్స్ ఫైట్..!
- ప్రేక్షకులు మ్యాచ్ వీక్షించేందుకు ఉచిత అవకాశం

6వ పేజీలో



## ఫిరాయింపు కార్పొరేటర్లపై
# అనర్హత వేటు పడనుందా?

- సోమవారమే హైకోర్టు తీర్పు!
- స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైసీపీకి అన్ని ఓట్లు ఎలా వచ్చాయి?
- వైసిపి బలం పెరుగుతోందా? కూటమి బలం సన్నగిల్లుతోందా?

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు అధికార, ప్రతిపక్ష పార్టీలలో కాక రేపుతోంది. తమ పార్టీ నుంచి బయటికి వెళ్లిన కార్పొరేటర్ల మద్దతుతో కూటమి 9 స్థానాలను దక్కించుకోవడంతో వైసిపి నేతలు ఒకపక్క గుర్రుగా ఉన్నప్పటికీ ఈ ఎన్నికలో పోటీ చేసిన వైసీపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు ఆ పార్టీకి బలం చేకూర్చినట్టు అవుతోంది. వైసీపీలో అసంతృప్తి తమకు బలాన్ని ఇచ్చిందని కూటమినేతలు సంబరపడుతున్న, ఈ




ఎన్నికల్లో వైసిపి కి వచ్చిన ఓట్లు చూసి ఆందోళన చెందుతున్నారు. జీవీఎంసీలో వైసీపీకి 32 మంది కార్పొరేటర్లు మాత్రమే ఉన్నారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పదిమంది వైసీపీ కార్పొరేటర్లు పోటీ చేశారు. ఈ పదిమంది (తరువాయి 2వ పేజీలో)

# విశాఖ చుట్టూ వినూత్న సిటీలు




- స్థిరమైన పట్టణీకరణకు వీఎంఆర్డీఏ కసరత్తు
- థీమ్-బేస్డ్ సిటీలు నిర్మాణానికి ప్రతిపాదనలు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ఒకటైన విశాఖపట్నం, ఇప్పుడు "థీమ్-బేస్డ్ సిటీలు" అనే వినూత్న ప్రణాళికతో నగర రూపాన్ని మరొక్కసారి మార్చబోతోంది. ప్రత్యేక రంగాల ఆధారంగా అభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుపరచడం, ఆర్థిక వికాసాన్ని ప్రోత్సహించే దిశగా వీఎంఆర్డీఏ థీమ్ బేస్డ్ సిటీల ప్రాజెక్టును అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్‌లు శుక్రవారం మీడియా కు తెలిపారు. విశాఖ నగరాన్ని 'బే సిటీ మియామీ'గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంలో భాగంగా ప్రతి పట్టణ క్లస్టర్ ఒక ప్రత్యేకమైన థీమ్ ఆధారంగా అభివృద్ధి చేయనున్నారు. ఉదాహరణకు ఐటీ అండ్ ఇన్నోవేషన్, హెల్త్ అండ్ వెల్‌నెస్, నాలెడ్జ్ అండ్ ఎడ్యుకేషన్, టూరిజం అండ్ కల్చర్, (తరువాయి 2వ పేజీలో)

## స్వచ్ఛతా అవార్డ్స్‌లో దేశంలోనే విశాఖ పోర్టు
# ప్రథమ స్థానం




(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)


విశాఖపట్నం పోర్టు అథారిటీ స్వచ్ఛత పఖ్వాడా అవార్డ్స్ 2024 లో దేశంలో మొదటి స్థానంలో నిలించింది. తద్వారా విశాఖ ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపింది. పోర్ట్స్, షిప్పింగ్ అండ్ వాటర్‌వేస్ మంత్రిత్వశాఖ నిర్వహించిన ఈ పోటీలో, శ్యామ ప్రసాద్ (తరువాయి 2వ పేజీలో)

## రీతూ సాహు కేసుపై
# సీబీఐ ఆరా!





6వ పేజీలో

# గంజాయి రవాణాకు చెక్ పెట్టేందుకు చర్యలు



6వ పేజీలో



## నేడు పాడేరులో
# సీఎం చంద్రబాబు పర్యటన

(6వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## అనర్హత వేటు పడనుందా?

కార్పొరేటర్లకు ఊహించని విధంగా ఓట్లు రావడం గమనార్హం. ఈ ఎన్నికలో పద్మా రెడ్డి 50 ఓట్లతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇదే పార్టీకి చెందిన లెక్కల లక్ష్మికి 39 ఓట్లు, పల్లా అప్పలకొండకు 38, ఇమ్రాన్ కు 38, కోడిగుడ్ల పూర్ణిమకు 38, రెయ్యి వెంకటరమణకు 37, గుండాపు నాగేశ్వరరావుకు 35, ఉరుకూటి రామచంద్రరావు 35, కె.వి.ఎన్ శశికళకు 35 బిపిన్ జైన్ కు 33 ఓట్లు వచ్చాయి. జీవీఎంసీలో వైసీపీకి ఉన్న ఓట్లు కన్నా ఎక్కువ ఓట్లు ఎలా వచ్చాయి? అనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ ఓట్లను బట్టి చూస్తే వైసిపి బలం పుంజుకుంటోందా? ? కూటమి బలం సన్నగిల్లుతోందా? అన్న ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. విశ్వసనీయ కథనాలు ప్రకారం మేయర్ మీద అసంతృప్తితో టీడీపీకి చెందిన కార్పొరేటర్లు వైసీపీ మద్దతు ఇచ్చారని తెలుస్తోంది. అలాగే తాము అడిగినన్ని సీట్లు ఇవ్వలేదని జనసేన కార్పొరేటర్లు పరోక్షంగా వైసీపీకి మద్దతు వైసిపికి మద్దతు ఇచ్చిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ రెండు పార్టీలు పార్టీ గీత దాటితే తప్ప వైసీపీకి అన్ని ఓట్లు వచ్చే అవకాశం లేదు. సీక్రెట్ బ్యాలెట్ కావడంతో వైసిపి కి ఇన్ని ఓట్లు ఎలా వచ్చాయని అడిగితే తమకు తెలియదంటే తమకు తెలియదు అంటూ టిడిపి, జనసేన కార్పొరేటర్లు తప్పించుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా తమ పార్టీ నుంచి బయటికి వెళ్లిన కార్పొరేటర్ల పై చట్టపరంగా చర్యలు తీసుకునేలా వైసీపీ అధిష్టానం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. మేయర్ హరి వెంకట కుమారిని గద్దె దించే సమయంలో వైసిపి కార్పొరేటర్లు ఏ విధంగా వ్యవహరించారో తెలియంది కాదు. అదే సమయంలో పార్టీ విప్ గా ఉన్న తైనాల విజయ్ కుమార్ విప్ జారీ చేశారు. అయితే ఆ ఎన్నికలకు ప్రిసైడింగ్ ఆఫీసర్ గా వ్యవహరించిన కలెక్టర్ ఎటువంటి నిర్ణయాలు తీసుకోపోవడంతో వైసిపి అధిష్టానం కోర్టుకు ఎక్కాల్సి వచ్చింది. ఇప్పటికే కోర్టు అనేక వాయిదాలు వేసి సోమవారం తీర్పు ఇవ్వడానికి నిర్ణయించింది. కోర్టు తీర్పు ఫిరాయింపుదారులకు వ్యతిరేకంగా వస్తే వారి సభ్యత్వం రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే కలెక్టర్ వీరికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్న కూడా సభ్యత్వం రద్దు అయ్యే అవకాశం ఉంది. వైసీపీ ఫిరాయింపు కార్పొరేటర్లు తమకు వ్యతిరేకంగా తీర్పు వస్తే ఏ విధంగా దాని నుంచి ఎలా బయట పడాలన్న వ్యూహాన్ని రచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా జీవీఎంసీలో కూటమి, వైసిపి కార్పొరేటర్ల మధ్య ఈ ఇంటర్నల్ అండర్స్టాండింగ్ ఎంతవరకు కొనసాగుతుందో వేచి చూడాలి.

## విశాఖ చుట్టూ వినూత్న సిటీలు

లాజిస్టిక్స్ అండ్ ట్రేడ్, పర్యావరణ స్థితిస్థాపకత వంటి రంగాలుగా విభజన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులను కేవలం పట్టణ ప్రణాళికకే పరిమితం చేయకుండా, నగరాల భవిష్యత్‌ను కొత్తగా ఆవిష్కరించాలనే దిశగా ముందడుగు వేస్తున్నారు. మౌలిక వసతులు కల్పన, పరిశ్రమలు స్థాపన, ప్రజలు కలసి అభివృద్ధి చెందే విధంగా ఈ ప్రణాళికలు రూపొందించనున్నారు.

**థీమ్ బేస్డ్ సిటీలు ప్రత్యేకతలు:** **ప్రత్యేక థీమ్‌లు మరియు జోన్లు:** ప్రతి పట్టణం ఒక థీమ్‌పై దృష్టి సారించి, తగిన పెట్టుబడులను, ప్రతిభా వంతమైన వనరులను ఆకర్షిస్తుంది. స్మార్ట్ మౌలిక వసతులు:లి పర్యావరణ హితతనం, సాంకేతికత, మరియు పౌరుల సంక్షేమం ప్రాధాన్యంగా ఉండేలా నిర్మాణం. ఉద్యోగ కేంద్రాలు:లి నిర్దేశిత లక్ష్య రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మరియు స్టార్టప్‌లను ప్రోత్సహించడం. గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ దృష్టి:లి పునరుత్పాదక శక్తి, సమీకృత నీటి నిర్వహణ, పర్యావరణ అనుకూలమైన డిజైన్ల రూపకల్పన. సాంస్కృతిక సమీకరణ:లి ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన విలువలను ప్రతిబింబించే కళలు, హస్తకళలు మరియు కమ్యూనిటీ స్పేస్‌లు ఉట్టిపడే విధముగా .

**ప్రాజెక్టు స్థలాలు మరియు ప్రాముఖ్యత:** విశాఖపట్నం లో ఉన్న సహజ నౌకాశ్రయం, ఉత్తమ రవాణా సదుపాయాలు మరియు భౌగోళిక ప్రాధాన్యతతో ఈ ఆధునిక పట్టణ నిర్మాణానికి అనువైన ప్రదేశం. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడులు వస్తాయని, సుమారు 5 నుండి 6 లక్షల ఉద్యోగాలు కల్పించబడతాయని, విశాఖపట్నం ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అంచనా.

**థీమ్ బేస్డ్ టౌన్‌షిప్‌ల కోసం ఎంపిక చేయబడ్డ ప్రాథమిక ప్రదేశాలు:** 1. కొత్తవలస గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం 2. సొంట్యాం గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం 3. విశాఖపట్నంలోనే ఇంకా రెండు ప్రదేశాల గుర్తింపు తుది దశలో ఉంది.

**భాగస్వామ్యాలు మరియు అభివృద్ధి:** ఈ ప్రాజెక్ట్ పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌లు, హైబ్రిడ్ మోడళ్ల ద్వారా అభివృద్ధి చేయనున్నారు. జాతీయ మరియు అంతర్జాతీయ నగర ప్రణాళిక నిపుణులు, ఆర్కిటెక్ట్స్, నిర్మాణ ఇంజినీర్లు మరియు ఇతర రంగాల నిపుణుల మద్దతుతో ప్రణాళికలు రూపొందించబడతాయి. ప్రణాళిక మరియు అమలు దశలన్నింటిలోనూ పర్యావరణ స్థిరత్వం, సమగ్రత మరియు ప్రజా భాగస్వామ్యం, ప్రధానంగా ఉండనున్నాయి.

## ప్రథమస్థానం

ముఖర్జీ పోర్టు అథారిటీ రెండవ స్థానం, ఇండియన్ మేరిటైమ్ యూనివర్సిటీ మూడవ స్థానం పొందాయి. స్వచ్ఛత మరియు పారిశుధ్య కార్యక్రమాల్లో విశేష కృషి చేసిన విశాఖపట్నం పోర్ట్ ని మంత్రిత్వశాఖ ప్రత్యేకంగా అభినందించింది. మంత్రిత్వ శాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, "స్వచ్ఛత కి భాగీదారీ" మరియు "సంపూర్ణ స్వచ్ఛత" కార్యక్రమాల కింద పోర్ట్ పలు ప్రభావవంతమైన కార్యక్రమాలు చేపట్టింది. వీటిలో పెద్ద ఎత్తున నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమాలు, "ఏక్ పెడ్ మా కే నామ్" మొక్కలు నాటే కార్యక్రమం, గోడలపై చిత్రలేఖనం, పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ సందేశాన్ని ప్రోత్సహించే సృజనాత్మక పోటీలు ఉన్నాయి. 15 సంవత్సరాలుగా మునిగిపోయి ఉన్న పడవలను తొలగించిన ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన మెగా క్లీనప్ డ్రైవ్ ఈ కార్యక్రమాలలో విశేషంగా నిలిచింది.

పోర్ట్ వైద్య విభాగం, పారిశుధ్య కార్మికుల కోసం సఫాయి మిత్ర సురక్ష శివిర్ నిర్వహించింది. ఇందులో వ్యాధి నిరోధక ఆరోగ్య పరీక్షలు, పీపీఈ కిట్ల పంపిణీ, వైద్య సదుపాయాల కల్పన వంటి సేవలు అందించారు. పర్యావరణ సుస్థిరత వైపు బలమైన అడుగులు వేస్తూ, పోర్ట్ విస్తృత స్థాయిలో పచ్చదనం అభివృద్ధి, ల్యాండ్‌స్కేప్ రూపకల్పన చేపట్టి, ఏఎస్ఆర్, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో మొత్తం 31,800 మొక్కలు నాటింది. కంభాలకొండ ఈకో టూరిజం పార్క్‌లో 350 మంది తో ట్రెక్కింగ్ మరియు శుభ్రత కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం సమాజంలో ఐక్యతను పెంచడంతో పాటు, పార్క్ పరిసరాలను మరింత అందంగా మార్చింది. స్వచ్ఛత లో విశాఖపట్నం పోర్ట్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పై పోర్ట్ చైర్మన్ డా ఎం అంగముత్తు, ఐఏఎస్ ఆనందం వ్యక్తం చేసారు. పోర్ట్ సాధించిన ఈ విజయంపై సిబ్బంది, భాగస్వాములను అభినందించారు. , స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాల సాధనలో స్వచ్ఛమైన, పచ్చని మరియు ఆరోగ్యవంతమైన పర్యావరణం కోసం పోర్ట్ కట్టుబడి ఉన్నదని వెల్లడించారు.

# పల్లా-పీలా వ్యూహాలు ఫెయిల్యూర్‌తో టెన్షన్.. టెన్షన్?

## డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానానికి గండం!







- పావులు కదుపుతున్న కూటమి నేతలు
- పార్టీ నేతలతో అంతర్గత చర్చలు
- పల్లా-పిలా వ్యూహాలు ఫెల్యూర్ తో టెన్షన్ టెన్షన్
- డిప్యూటీ మేయర్ స్థానాన్ని చేజిక్కించుకునేందుకు టిడిపి నేతల మళ్ళీ కసరత్తు
- స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో బయటపడ్డ కూటమి నేతల మధ్య మనస్పర్ధలు
- స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైఫల్యంతో గందరగోళం
- కూటమి నేతల మధ్య అభిప్రాయ బేధాలను అనుకూలంగా మార్చుకుంటున్న వైసిపి

(మేజర్ న్యూస్, విశాఖపట్నం)

విశాఖ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమినేతల మధ్య మనస్పర్ధలు బయటపడ్డాయి.పది స్థానాలను సునాయాసంగా కైవసం చేసుకోవలసిన కూటమినేతలు అత్తెసరు ఓట్లతో బయటపడ్డారు. ఇదివరకు మేయర్ స్థానానికి అవిశ్వాస తీర్మానం పెట్టి ఆ స్థానాన్ని విజయవంతంగా లాగేసుకున్న కూటమినేతలు నేడు స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో పది స్థానాలను అదే స్థాయిలో కైవసం చేసుకోవాలని ఆశించారు. కానీ ఈ ఎన్నికలలో భారీ క్రాస్ ఓటింగ్ జరిగి ఒక స్థానాన్ని వైసీపీ గెలవడం జరిగింది.కూటమి పార్టీల చేరిన కొందరు వైసిపి కార్పొరేటర్లు వైసీపీకి అనుకూలంగా ఓట్లు వేసినట్లు తెలుస్తుంది. ఈ కారణం వల్ల వైసిపి అభ్యర్థి పద్మా రెడ్డి 50 ఓట్లతో గెలుపొందారు. కూటమి పార్టీలను ముందు ఉండి నడిపిస్తున్న టిడిపి ఈ విషయంలో పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు. ముఖ్యంగా విశాఖ నగరం మేయర్ పీలా శ్రీనివాసరావు,ఏపీ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.స్టాండింగ్ కమిటీ పది స్థానాలను గెలిపించ లేక పోయారనే విమర్శల పాలయ్యారు. ఇప్పుడు తాజాగా డిప్యూటీ మేయర్ స్థానాన్ని కూడా లాక్కోవాలనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం డిప్యూటీ మేయర్ గా వైసిపి దళిత నాయకుడు కట్టమూరి సతీష్ ఉన్నారు.అవిశ్వాస తీర్మానం పెట్టి అతనిని కూడా దించేసి ఆస్థానాన్ని కైవసం చేసుకోవాలని కూటమినేతలు ప్రయత్నిస్తున్నారు.ఇప్పటికే దీనికి సంబంధించి అందరూ సంతకాలు చేయడం జరిగింది.అవిశ్వాస తీర్మానం పెట్టి వైసిపి అభ్యర్థిని దించేసి ఆ స్థానాన్ని మళ్ళీ టిడిపి నాయకుడితో భర్తీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ పదవీకాలం కేవలం 6 నెలలు మాత్రమే ఉంటుంది.అయినప్పటికీ కూడా కూటమి నేతలు తమ ప్రయత్నాలు మానడం లేదు.ఈసారి కూడా పదవుల విషయంలో జనసేనకు మొండి చేయి తప్పడం లేదు.జనసేన మేయర్ స్థానాన్ని ఆశించి బంగపడింది,తర్వాత స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూడా కొన్ని స్థానాలను తమకు కేటాయించాలని ప్రతిపాదించింది. ఆ ఎన్నికలలో కూడా జనసేనకు మొండిచేయి ఎదురయింది.ఇక డిప్యూటీ మేయర్ స్థానం కూడా టిడిపి దక్కించుకోవాలని చూస్తుంది.దీంతో టిడిపి- జనసేన పార్టీల మధ్య అభిప్రాయ భేదాలు తారస్థాయికు చేరుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. మొన్న జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆ ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. అలాగే దూరంగా ఉన్నారు. జనసేన పార్టీ అధిష్టానం పై ఆ పార్టీ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కొన్ని స్థానాలు పోటీ చేసేందుకు ప్రతిపాదించినప్పటికీ కూడా ఆ పార్టీ ఎమ్మెల్సీ నాగేంద్రబాబు మాత్రం కూటమి ప్రభుత్వం సుస్థిర పాలన కోసం జనసేన పార్టీ కొన్ని త్యాగాలు చేయక తప్పదని సూచించడంతో ఆ పార్టీ కార్పొరేటర్ లు వెనకడుగు వేయాల్సి వచ్చింది.అయినప్పటికీ కూడా టిడిపి- జనసేన నేతల మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ జరుగుతుంది. ప్రతి విషయములోను టిడిపి పెత్తనాన్ని జనసేన పార్టీ నాయకులు సహించలేకపోతున్నారు. కొన్ని విషయాలలో టిడిపి నేతలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తూ ఉండటం పట్ల జనసేన పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో జనసేన పార్టీ నాయకులకు ప్రియార్టీ కూడా ఇవ్వకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని హామీలతో కూటమి పార్టీలో చేరిన వైసిపి కార్పొరేటర్లకు తగిన న్యాయం చేయడంలో వైఫల్యం చెందడం వల్లే పార్టీ ఫిరాయింపు కార్పొరేటర్లు కూటమినేతలకు వ్యతిరేకంగా క్రాస్ ఓటింగ్ చేసి వైసిపి అభ్యర్థి గెలుపునకు సహకరించారనే ఆరోపణలు వస్తున్నాయి. పది స్థానాలకు పది స్థానాలు గెలుచుకోవాల్సిన పరిస్థితి నుంచి తొమ్మిది స్థానాల మాత్రమే అతి కష్టం మీద గెలుపొంది ఇది కూటమి భారీ విజయమంటూ టిడిపి నేతలు చంకలు గుద్దుకోవడం పట్ల పలువురు ఎద్దేవా చేస్తున్నారు.ఓడిపోయిన ఒక స్థానాన్ని కోసం పట్టించుకోకుండా, ఎలా క్రాస్ ఓటింగ్ జరిగింది అనే దాని కోసం విశ్లేషించకుండా, తాము ఈ పోటీలో చాలా కష్టపడి గెలిచినట్లు గ్రహించకుండా, తొమ్మిది స్థానాలు గెలిచామంటూ హడావిడి చేస్తున్నారు. మరోపక్క వైసీపీ నేతలు ఇది ఒక గెలుపేనా అంటూ కూటమి నేతలను ఎద్దేవా చేస్తున్నారు.పటిష్టంగా ఉన్న పార్టీల నుంచి ఒక సీటును తాము కైవసం చేసుకున్నా మని వైసిపి ఘనంగా చెప్పుకుంటుంది. అసలు కూటమి పార్టీలో నేతల మధ్య అభిప్రాయ పేదల రావడానికి, స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో ఒక సీటు పోవడానికి ప్రధాన కారణం టిడిపి పార్టీ నేతలే అనే విమర్శలు వస్తున్నాయి. మేయర్ పీలా శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లు కూటమి నేతలు అందరిని కలుపుకుపోవడంలో విఫలం చెందారనే విమర్శలు వస్తున్నాయి. ప్రతి విషయంలోనూ టిడిపి మార్కు కనిపించాలనే ఉద్దేశంతో జనసేన, బిజెపి నాయకులను అస్సలు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పుడు కొత్తగా కులాల మధ్య కుంపట్లు కూడా మొదలయ్యాయి. ప్రధాన సామాజిక వర్గాలకు మాత్రమే టిడిపి పెద్దపీట వేయడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అయినప్పటికీ టిడిపి అధిష్టానం అవేమీ పట్టించుకోవడం లేదు. తాము చెప్పిందే వేదం అన్నట్లు గా టిడిపి నేతలు వ్యవహరిస్తున్నారు. మరి కొద్ది రోజులలో డిప్యూటీ మేయర్ స్థానానికి అవిశ్వాస తీర్మానం పెట్టి ఆస్థానం కూడా కైవసం చేసుకున్న విషయంలో టిడిపి నేతలు ముందు ఉన్నారు. అయితే ఈ విషయంలో జనసేన, బిజెపి పార్టీలు టిడిపితో కలిసి వస్తాయా లేదా అన్నది వేచి చూడాలి.సుమారు ఇంకా 6 నెలల పదవీకాలం ఉండే డిప్యూటీ మేయర్ స్థానాన్ని సాధించుకునేందుకు టిడిపి అన్ని ప్రయత్నాలు చేస్తుంది.




## రైతులు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిరసన



**నర్సీపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జి.కోడూరు క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక దళితులు, పేదలు చేపట్టిన నిరాహార దీక్ష 17వ రోజుకు చేరుకుంది. అయినప్పటికీ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దళిత నిరుపేద రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఉద్యమానికి మద్దతుగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) మాకవరపాలెం మండల సెక్రెటరీ తాతబ్బాయి నేతృత్వంలో పార్టీ నాయకులు నిరాహార దీక్షకు మద్దతు ప్రకటిస్తూ, క్వారీ రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని ఆపవద్దని పిలుపునిచ్చారు. "పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, అధికారులు ఎంత నిర్లక్ష్యం చేసినా, మనం ధైర్యంగా ముందుకు సాగాలి. అందరం కలిసి పనిచేస్తే, క్వారీని రద్దు చేయించగలమని ఆయన ఉద్యమకారులను ఉత్తేజపరిచారు. అనంతరం ప్రజా సంఘాలు,రైతులు మరియు తమ భూములను కాపాడుకోవడానికి మరియు మైనింగ్ మాఫియా దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డిఓ కార్యాలయం నుండి శ్రీ కన్య కూడలి మీదుగా అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దకు చేరుకొని, తమ గోడును వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు.రైతులు తమ వినతి పత్రంలో అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం, అణగారిన ప్రజల విముక్తి కోసం బ్రిటిష్ బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలను అర్పించిన వీరోచిత చరిత్రను గుర్తు చేశారు. అయితే నేడు ఆయన పేరును వాడుకొని కొందరు మైనింగ్ మాఫియా ద్వారా దళితుల భూములను క్వారీ పేరుతో దోచుకుంటున్నారని, రైతుల జీవనాధారాన్ని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు అధికారులు స్పందించకపోవడంతో మా గోడును అల్లూరి విగ్రహానికి వినూత్నంగా తమ కష్టాన్ని చెప్పుకొన్నామని ఈ సందర్భంగా రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బొంతు రమణ, వైసీపీ నాయకులు మట్ల చంటిబాబు, సీపీఎం నాయకులు చిరంజీవి, రైతులు అప్పారావు, పెంటయ్య, కళ్యాణ్, లోవరాజు,వంశీ, పెద్దలు, మహిళలు మరియు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల తర్వాత చేపల మార్కెట్ వద్ద శుభ్రత పనులు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పట్టణంలోని 83వ డివిజన్ పరిధిలో గల 5వ వార్డ్ ఏ.ఎం.సీ కాలనీలో చేపల మార్కెట్ వద్ద గత ఐదేళ్లుగా పరిశుభ్రత చేయని ప్రభుత్వ స్థలాన్ని శుభ్రం చేయించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకురావడంతో శుక్రవారం 83వ డివిజన్ కూటమి పార్టీ ఇంచార్జ్ లు బొద్దపు ప్రసాద్, మంగా ఈశ్వర్ మరియు అనకాపల్లి టీడీపీ మీడియా కోఆర్డినేటర్ ఎస్. భానుచందర్ (అఖి) ఆధ్వర్యంలో జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి మరలా చెత్త వేయకుండా అనంతరం అక్కడ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు జిల్లా టిఎన్టిసి ఉపాధ్యక్షులు పిట్ల రాజు, బొమ్మల దేవి మరియు జీవీఎంసీ సిబ్బంది పృధ్వి, ఎస్.ఎస్ రవికుమార్, మాడుగుల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**పరవాడ, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మండలంలో గల వాడచీపురుపల్లి గ్రామపంచాయతీ శివారు పోలిరెడ్డి పాలెం గ్రామంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులు 5 లక్షలు రూపాయలు తో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివలంక లక్ష్మి మరియు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో

## వరలక్ష్మీ వ్రత కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం



**వి మాడుగుల, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మాడుగుల టీటీడీ కళ్యాణ మండపంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ఏడి అశోక్ కుమార్ సమక్షంలో చైర్మన్‌గా పుప్పాల అప్పలరాజు వైస్ చైర్మన్ గా దాలిపోయిన గోవిందరాజు తో పాటు 15 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ నలుమూలల నుండి కార్యకర్తలు నాయకులు జనసేన బిజెపి టిడిపి కూటమి నాయకులు వివిధ పార్టీ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాడుగుల ఎంపీపీ తాళ్లపు రెడ్డి వెంకట రాజారాం జడ్పిటిసి కిమిడి రమణమ్మ దేవరపల్లి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు కింతలి కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఉండూరు దేముడు మాడుగుల మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ ఏ ఈ అశోక్ కుమార్ నాలుగు మండలాల టిడిపి జనసేన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు అధ్యక్షులు వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ నాకు ఈ పదవ ఇచ్చిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కు ఎంపీ సీఎం రమేష్‌కు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కు టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు భక్తులు తాతయ్య బాబుకు ధన్యవాదాలు తెలుపుతూ నాపై ఉన్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మార్కెటింగ్ అభివృద్ధికి నాతోపాటు వైస్ చైర్మన్ డైరెక్టర్లు కలుపుకుంటూ శక్తివంతు లేకుండా మార్కెట్ అభివృద్ధికి పెద్దలు సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని అన్నారు అదేవిధంగా మాడుగుల లో కొన్ని సమస్యలపై శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి దృష్టికి తీసుకెళ్లారు మార్కెట్ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలతోపని చేస్తానన్నారు అనంతరం వచ్చిన నాయకులు కార్యకర్తలు చైర్మన్ ను వైస్ చైర్మన్ సత్కరించారు.

## కరెన్సీ నోట్లతో నూకాంబిక అమ్మవారుకు అలంకరణ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి కరెన్సీ నోటులతో అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, టౌన్ సిఐ టీవీ విజయ్ కుమార్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాతకు సారె సమర్పణ



**విజయనగరం టౌన్, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాలు ప్రకారం శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్బంగా వాసవి క్లబ్ - విజయనగరం అధ్యక్షులు విజ్జపు విజయ్ ఆధ్వర్యంలో 'చీర - సారె' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కు పట్టు వస్త్రాలు, 52 రకాల పిండి వంటలతో సారె సమర్పించడం జరిగింది. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షులు విజ్జపు విజయ్ మాట్లాడుతూ లోకకళ్యాణర్థం ప్రజలు సిరిసంపదలతో తులతుగాలని వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. కేబనెట్ సెక్రటరీ(అడ్మిన్) ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ నిరంతరం సమాజసేవా కార్యక్రమంలు చేపడుతుండడం వాసవి క్లబ్ ముఖ్య ఉద్దేశ్యం అని, త్వరలో పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.వి. కృష్ణారావు, మాచర్ల చంద్రశేఖర గుప్త, డిమ్స్ రాజు, కట్టామూరి శంకర్రావు, గుడిశా వినోద్, ప్రాజెక్ట్ చైర్మన్ రత్నారావు, రీజియన్ సెక్రటరీ సముద్రాల నాగరాజు, క్లబ్ కార్యాదర్శి నానాజీ, కోశాధికారి కృష్ణారావు, కుమార్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ రైస్‌ను పట్టుకున్న ఎల్.కోట పోలీసులు




**లక్కవరపుకోట, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** మండలం లోని విశాఖ అరకు ప్రధాన రహదారి గుండా ఎస్ కోట నుంచి విశాఖ పి డి ఎస్ (కోటా రైస్ )ను అక్రమంగా ఏపీ 39 WB 3006 నెంబర్ గల బొలెరో వాహనం లో 65 బస్తాలు( 3250) కేజీ లు ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న పక్కా సమాచారం మేరకు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది తో కాపు కాసి వెనును అపి డ్రైవర్ ని బియ్యం కొనుగోలు చేసిన వ్యక్తి ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి నట్లు ఎస్ తెలిపారు ఈ బియ్యం ఎల్ కోట మండలం లో పలు గ్రామాలలో ఆలాగే ఎస్ కోట లో కొనుగోలు చేసి విశాఖపట్నం తరలిస్తున్నట్లు పట్టు బడిన వారు తెలిపారు అని వీరిద్దరూ కూడా విశాఖపట్నం జిల్లా కాపుల ఉప్పాడ ప్రాంతం కి చెందిన వారు అని వీరి పేర్లు మరుపల్లి సాయి పొడుగు సురేష్ లు గా ఎస్ ఐ పేర్కొన్నారు ఈ దాడి లో ఎచ్ సి లు పీ సి లు పాల్గొన్నారు

# ఆడబిడ్డల రక్షణ సమాజ బాధ్యత

**బొబ్బిలి, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** ఆడబిడ్డల రక్షణ సమాజ బాధ్యతగా తీసుకున్నప్పుడే పుట్టిన ప్రతి ఆడబిడ్డ వృద్ధిలోకి వస్తుందని బొబ్బిలి యెస్ టి ఓ పి వి పద్మనాభం అన్నారు.



కారుణ్య మరియు రోటరీ ఆధ్వర్యంలో బొబ్బిలి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను కారుణ్య సంస్థ చైర్మన్ జె సి రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న బాలికలు రోటరీ ప్రతి నిధులకు రాఖీలు కట్టగా 320 మంది విద్యార్థులకు మిఠాయిలు తినిపించి పంపిణీ చేశారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ రక్షా బంధన్ నేపథ్యంలో ఆడబిడ్డలపై లైంగిక వేధింపులు అరికట్టినప్పుడే రక్షా బంధన్ కు సార్ధకతని అన్నారు .ఆడ పిల్లలపై లైంగిక దాడి జరిగినప్పుడు అరవాలి, పరుగెత్తాలి, చెప్పాలి అని అన్నారు.ప్రతి బాలిక చదువుకోవాలన్నారు. అమ్మా ,నాన్నల మాటను వినాలని ప్రతిపనిలో అమ్మ నాన్నను గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్, సభ్యులు జయప్రకాష్ సిబ్బంది,చిన్నారి ఇ వాంజిలిన్,బాలికలు పాల్గొన్నారు.




# చిల్లర దుకాణలపై హైవే అధికారుల ఉక్కుపాదం



**భోగాపురం, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** చిల్లర దుకాణాలపై హైవే అధికారుల పంజా విసురుతున్నారు. గత కొన్నేళ్లుగా ఇదే ప్రాంతంలో బ్రతుకు తెరువు కొనసాగిస్తున్న వీరిని ఖాళీ చేసేందుకు పొంతన లేని విషయాలు చెబుతున్నారు. భోగాపురం మండలం సవరబిల్లి కూడలి సమీపంలో పలు దుకాణాల ద్వారా వందమందికి పైగా జీవనోపాధిని పొందుతున్నారు. ఇంతలో అక్కడికి విచ్చేసిన హైవే అధికారులు దుకాణాలు ఖాళీ చేయాలంటూ హెచ్చరించారు. ఈ ప్రాంతంలో పాదచారులు నడిచే వంతెన వస్తుందని, ఇదివరకే మీకు ఖాళీ చేయమంటే ఎందుకు అశ్రద్ధ చేశారంటూ వారిపై ఆగ్రహించారు. హుటాహుటిన ఓ జెసిబి తీసుకొచ్చి కొన్ని దుకాణాలను పడగొట్టేశారు. దీనిపై ఆగ్రహించిన సమీప దుకాణదారులందరూ కలిసి వంతెన నిర్మాణం జరిగితే తప్పనిసరిగా మేము ఇక్కడి నుంచి వెళ్లిపోతామని, ఎలాంటి ఆర్డరు చూపించకుండా మమ్మల్ని ఇలా దౌర్జన్యంగా ఖాళీ చేయమనడం సబబు కాదంటూ వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మీరు ఇక్కడ ఖాళీ చేయాల్సిందే అంటూ పది రోజులు సమయం ఇస్తూ అక్కడి నుంచి వెనుదిరిగారు. దుకాణాలకు ఆనుకొని ఉన్న ఓ ప్రైవేటు వెంచర్ కు ములాఖత్ అవ్వడంతోనే అధికారులు మమ్మల్ని ఇక్కడి నుంచి వెళ్ళగొట్టనున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

# ఆర్.వి.జి.కె.రంగారావుకు ఘనంగా నివాళులు

**బొబ్బిలి ఆగష్టు 8, మేజర్ న్యూస్:** దివంగత ఆర్ వి జి కె రంగారావు (కుమార్‌రాజా) శత జయంతి సందర్భంగా శుక్రవారం రాజా కాలేజ్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఫెస్ట్-2025లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన పాల్గొన్నారు.బొబ్బిలి కుమార్ రాజా వారు శ్రీ ఆర్.వి.జి.కె.రంగారావు (కుమార్ రాజా, బొబ్బిలి) శత జయంతి సందర్భంగా బంధు, మిత్ర సపరివార సమేతంగా వారి కుమారుడు శాసన సభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం, రాజా ఆర్. ఎస్.



ఆర్. కే. రంగారావు కళాశాలలో, యాజమాన్యం ఏర్పాటు చేసిన శతాబ్ది ఉత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే బేబీనాయనని సాదరంగా ఆహ్వానించారు. ఈ వేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పలువురు మాట్లాడుతూ, కుమార్ రాజా వారి రాజకీయ, రాచరిక విధానాలను గురించి మరియు వారి వ్యక్తిగత అభిరుచులు, వారు చేసిన ప్రజాసేవను గురించి కొనియాడారు. ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ, తాము రాజకుటుంబలో పుట్టినప్పటికీ, సామాన్యుల వలె జీవనం సాగిస్తూ ప్రజాసేవలో ఇంత మంచి పేరు తెచ్చుకోవడానికి కారణం తమ తండ్రి క్రమశిక్షణ అని అన్నారు. వారికి బాగా చదువుకునే విద్యార్థులు అంటే ఎంతో అభిమానం అని, నిరుపేద కుటుంబంలో ఉన్న అటువంటి కొందరు విద్యార్థులను సొంత ఖర్చులతో చదివించేవారని తనకి కూడా అదే స్ఫూర్తి అని తెలిపారు. అంతే కాకుండా, గురువులు పట్ల కూడా వారు ఎంతో గౌరవం చూపేవారని, కాలేజ్ మరియు స్కూల్ విషయంలో గురువులు ఇచ్చే సలహాలను పాటిస్తూ కళాశాలలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చారని తెలిపారు. వ్యక్తిగతంగా క్రీడలు పట్ల వారికి ఆసక్తి ఎక్కువ అని, 80 పైన వయసు వచ్చినా టెన్నిస్ ఆడేవారని అన్నారు. ప్రతిక్షణం వారి జ్ఞాపకాలతో గడుపుతుంటానని, ప్రజాసేవలో తమ అన్నదమ్ములు ఎల్లప్పుడూ తమ తండ్రిగారు సూచనలను పాటిస్తామని చెప్పారు. కాలేజ్ యాజమాన్యం ఏర్పాటు చేసిన "ఫెస్ట్-2025" పోస్టరును ఆవిష్కరించారు.అనంతరం, విద్యార్థినీ విద్యార్థులు చేసిన "ఫ్లాష్ మాబ్" డాన్స్ ను వీక్షించి, ఏర్పాటు చేసిన 60 స్టాళ్లను సందర్శించారు.విద్యార్థినీ విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన తో సెల్ఫీ లు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రఘునాథ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు గోనా అప్పారావు, కళాశాల యాజమాన్యం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లైట్లు సరఫరా సరే.. బిగించడానికి క్లాంప్‌లు ఏవి?: మైపాడ



**నెల్లిమర్ల, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీలో ఇటీవల ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు అధికారులు లైట్లు ఇచ్చి వాటిని బిగించడానికి క్లాంపులు, రాడ్లు ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని బిజెపి మండల అధ్యక్షులు, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఏడో వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు అధికారులు కేవలం లైట్లు ఇచ్చి క్లాంప్స్, రాడ్స్ ఇవ్వక పోవడంతో వాటిని మైపాడ స్వంత నిధులతో సమకూర్చి బిగించారు. కేవలం లైట్లు సరఫరా చేస్తే సరిపోదని వాటిని బిగించడానికి మెటీరియల్ అధికారులు సమకూర్చాలని మైపాడ డిమాండ్ చేశారు. గుర్రం ఇచ్చి దానికి కళ్లెం ఇవ్వని చందంగా అధికారులు తీరు ఉందని చెప్పారు. ప్రజల నుంచి వివిధ రూపాలలో పన్నులు వసూలు చేస్తున్న అధికారులు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు.

# 12 మద్యం సీసాలు స్వాధీనం



**పూసపాటిరేగ, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో ఆ శాఖ అధికారులు గొలుసు దుకాణాలపై దాడులను నిర్వహిస్తూనే ఉన్నారు. అందులో భాగంగా పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి మత్స్యకార గ్రామంలో నిర్వహించిన అనధికార మద్యం దుకాణాల దాడుల్లో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతను వద్ద ఉన్న 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహించిన, పబ్లిక్ స్థలాల్లో మద్యాన్ని సేవించి అనుచితంగా ప్రవర్తించిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ హెచ్చరించారు. అనధికారికంగా మద్యం దుకాణాలను నిర్వహిస్తే తమ శాఖ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా సి ఏ రవికుమార్ పేర్కొన్నారు.

# శాంతియుత జీవనమే రక్షాబంధన్



**చీపురుపల్లి ఆగష్టు 8 మేజర్ న్యూస్ :** శాంతియుత జీవనమే అసలైన రక్షాబంధన్ అని బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రాల జిల్లా ఇంచార్జ్ రాజయోగిని బికే అన్నపూర్ణ అన్నారు. చీపురుపల్లిలోని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ సేవాకేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరమాత్మ రక్షణలో స్వయాన్ని బంధించుకోవాలని, శాంతియుత జీవితాన్ని జీవించాలని సూచించారు. ఇదే అసలైన రక్షాబంధన్ అని అన్నారు. పరిసర గ్రామాల నుంచి విచ్చేసిన బ్రహ్మకుమారీలకు ఆమె రాఖీ ధారణ చేశారు. కార్యక్రమంలో స్థానిక సేవా కేంద్ర ఇంచార్జి బీకే శాంతి పాల్గొన్నారు.




## బంగారు కుటుంబాలకు వైద్యుల సహాయ హస్తం

### - కలెక్టర్‌ను కలిసిన వైద్యులు
### - పలు సేవా కార్యక్రమాలపై హామీ



**శ్రీకాకుళం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** జిల్లాలోని బంగారు కుటుంబాలకు వైద్యులు అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పి4 కార్యక్రమానికి తమ వంతు మద్దతు పలికారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను శుక్రవారం వారి కార్యాలయంలో వివిధ రంగాలకు చెందిన 85 మంది వైద్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని 2,580 బంగారు కుటుంబాలకు తాము మార్గదర్శకులుగా నిలుస్తామని వైద్యులు కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సనపల నర్సింహమూర్తి, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూర్తి కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ భవానీ, డాక్టర్ శిరీష, డాక్టర్ అరవింద్, డాక్టర్ రేవతి, పిల్లల వైద్యుడు డాక్టర్ వినోద్, జె సి ఐ, ఏపీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి డాక్టర్ మనోజ్ తదితరులు కూడా పాల్గొన్నారు. గైనకాలజీ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, 75 సోషల్ వెల్ఫేర్ సంస్థలను 12 జోన్లుగా విభజించి, కౌమార దశలో ఉన్న బాలికలకు హెల్త్ ఎడ్యుకేషన్ అందిస్తామని, శానిటరీ నాప్‌కిన్లు పంపిణీ చేస్తామని, ఎనీమియా నివారణ కోసం ప్రతి వారం ఒక హాస్టల్ చొప్పున వెళ్లి సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం గ్రేటర్ పరిధిలోని 48 సచివాలయాల్లో ఎన్సీబీ (వృద్ధాప్యంలో వచ్చే సాధారణ వ్యాధులు)తో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి వైద్యపరంగా సహాయ సహకారాలు అందించనున్నట్లు ఫిజిషియన్స్ అసోసియేషన్ ప్రకటించింది. అలాగే జెసిఐ కూడా మూడు అనాథ శరణాలయాలను దత్తత తీసుకోవాలని నిర్ణయించగా, లయన్స్ క్లబ్ హర్షవల్లి తరపున డాక్టర్ సత్య స్వరూప్ వృద్ధాశ్రమాల్లో ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోడు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వైద్యుల ఈ సామాజిక సేవా తపనను అభినందిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు




**మెలియాపుట్టి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు పెట్టుబడులు తగ్గి అధిక ఆదాయం లభిస్తుందని ఒడిస్సా గజపతి జిల్లా సెంచూరియన్ అగ్రికల్చర్ విద్యార్థులు అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండలంలోని వసుంధర గ్రామంలో రైతులకు మినీ కిసాన్ మేలా పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు రైతులకు ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల పై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సాగుతో ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవచ్చని రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, ఏవో.ఎస్ దానకర్ణుడు, దేవేంద్రరావు,ఎస్. అప్పలనాయుడు, సలాన రాఘవరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ సమస్యకు, పరిస్కారమార్గం చూస్తాం

### శాసనసభ్యులు గొండు శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ప్రతీ సమస్యకు, పరిస్కారమార్గం చూస్తానని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ శుక్రవారం అన్నారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు, ఊహించని వినతులు అందాయి. సమస్యలు ఎప్పటికప్పుడు పరిస్కారం చేస్తున్నారనే కథనంతో శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార, ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తుందని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగరనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మండలంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా వాడవాడల భక్తిశ్రద్ధలతో వరలక్ష్మివ్రతాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయాన్నే లేచి లక్ష్మీదేవికి పలు రకాల పండ్లు జాతులు, పిండి వంటకాలు, మిఠాయిలు నైవేద్యం పెట్టి పలువురు ముత్తైదువులకు పిలిచి వారికి ఫలదానం ఇచ్చి వారి వద్ద నిండునూరేళ్ళ పిల్లాపాపలతో సుమంగళిగా ఉండాలని ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే శ్రావణ శుక్రవారం సందర్భంగా కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయానికి, శ్రీ లక్ష్మీగణపతి ఆలయానికి, శ్రీ శివకేశవపంచాయతన ఆలయాలలో వేద పండితులు సామూహిక వరలక్ష్మివ్రతాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అయితే గతంలో పట్టణాలకే పరిమితమైన శ్రావణశుక్రవారం పండగా ఇప్పుడు పల్లెలలో నిర్వహించటంలో పల్లెల్లో పండగ వాతావారణం నెలకొంది.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అనుసరించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి.త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు.ప్రజల నుంచి వచ్చిన వినతలు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు.

## బోస్టన్ నగరంలో ముగిసిన ఎన్ సి ఎస్ ఎల్ సదస్సు

### పాల్గొన్న ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** అమెరికా బోస్టన్ నగరంలో జరిగిన ప్రతిష్ఠాత్మక 50వ ఎన్ సి ఎస్ ఎల్ మూడవ రోజు మీటింగ్ బోస్టన్ స్టేట్ పార్లమెంటరీ హౌస్ వద్ద పలు దేశాలకు చెందిన ప్రజా ప్రతినిధులతో సమావేశమై సదస్సును శుక్రవారంతో ముగించారు. ఈ సదస్సులో ఏపీ తరపున ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం ఎన్ ఎల్ సి అధ్యక్షులు కరాడ్ చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ను ఎమ్మెల్యే కూన రవికుమార్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో పాల్గొనడం చాలా సంతోషం ఇచ్చిందని ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని అన్నారు. మిగిలిన ప్రజాస్వామ్య దేశాల్లో ఆధునిక రాజకీయ విధానాలను మరియు అమెరికాలోని పొలిటికల్ సిస్టంను విశ్లేషించే గొప్ప వేదికగా నిలిచిందని తెలియజేశారు. మూడు రోజులు సదస్సు చాలా గొప్పగా జరిగిందని, ఇది మరిచి పోలేని అనుభూతి నిచ్చిందని తెలియజేశారు.



## ఆదివాసి దినోత్సవం విజయవంతం చేయండి



**మెలియాపుట్టి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9వ తేదీన పాతపట్నం మార్కెట్ యార్డ్ నందు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో శనివారం ఘనముగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండలంలో బందపల్లి, బగడా, ఎగువబగడ తదితర గిరిజన గ్రామాలలో గిరిజన నాయకులు ప్రపంచ ఆదివాసి దినోత్సవం (పండగ) ను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఆదివాసీలు ఐక్యత చాటుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు చేయాలని ఇచ్చారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

# రీతూ సాహూ కేసుపై సీబీఐ ఆరా!

- సుప్రీం కోర్టు ఆదేశాలతో కేసు సిబిఐకు అప్పగించిన విశాఖ పోలీసులు
- కేస్ ఫైల్స్, డిజిటల్ ఎవిడెన్స్, సిసి ఫుటేజ్ సిబిఐకి అప్పగించిన విశాఖ పోలీసులు?
- కేసు ఫైల్ మొత్తం డిజిపి పంపిన విశాఖ పోలీసులు
- నేడో రేపో విశాఖలో సీబీఐ రీతూసాహు కేసు దర్యాప్తు ముమ్మరం

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



సంచలనం రేపిన బెంగాలి విద్యార్థి రీతూ సాహూ కేసును విచారించేందుకు సిబిఐ రంగంలోకి దిగింది. మొదట ఈ కేసును ఆత్మహత్యగా విశాఖ పోలీసులు నమోదు చేయడంతో ఆమె తండ్రి దీనిపై సవాలు చేస్తూ ఇది హత్యగా భావించి కోర్టులో కేసు వేయడం జరిగింది. అలాగే బెంగాల్లో కూడా మరో కేసు పెట్టడం జరిగింది. అప్పట్లో ఈ కేసు విచారణ పై విశాఖ పోలీసులపై అనేక ఆరోపణలు వచ్చాయి. పోలీసులు లంచాలు తీసుకుని ఈ కేసును నీరు గార్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు కూడా వచ్చాయి. అయితే రీతు సాహూ తండ్రి మాత్రం విశాఖ పోలీసులను సవాలు చేస్తూ ఇది హత్య అంటూ ఆరోపించారు. ఆరోపించడమే కాక న్యాయ పోరాటానికి సిద్ధమయ్యారు. చివరకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సిబిఐ ఈ కేసును విచారించేందుకు రంగంలోకి దిగింది. 2023 జూలై14న విశాఖలోని హాస్టల్ భవనం పైనుంచి అనుమానాస్పద స్థితిలో పడిన రితూ సాహో తర్వాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే నెల 16న మృతి చెందడం జరిగింది. ఈ కేసును ఆత్మహత్యగా భావించి పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు కూడా దీనిని ఆత్మహత్యగా నిర్ధారించగా, రితూ సాహో మృతిపై ఆమె తండ్రి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. వెస్ట్ బెంగాల్ సీఎంకు అప్పట్లో ఆమె తండ్రి సుఖదేవ్ సాహూ ఫిర్యాదు చేశారు. విశాఖలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వెస్ట్ బెంగాల్లో కూడా మరో కేసు నమోదయింది. ఈ ఘటనపై విశాఖలో వెస్ట్ బెంగాల్ సిఐడి విచారణ కూడా ప్రారంభించింది. అప్పట్లో ఈ కేసుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా దృష్టి సాధించడం జరిగింది. అప్పటి అడిషనల్ డీజీ బాగ్చి ని విశాఖ పంపి కేసు పై ఏపీ ప్రభుత్వం ఆరా తీసింది. తొలుత అనుమానస్పద మృతి సెక్షన్ కింద విచారణలో భాగంగా 304(2) సెక్షన్ ఆల్టర్ చేసారు. ఈ కేసులో హాస్టల్ నిర్వాహకులు సహా నలుగురిని అరెస్టు విశాఖ పోలీసులు అరెస్టు చేయడం కూడా జరిగింది. ఈ ఘటనపై రీతూ సాహు తండ్రి తన న్యాయపోరాటం ఆపలేదు. తన కుమార్తెకి న్యాయం జరగాలని రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయిలో పోరాటం చేశారు. ఈ క్రమంలో విశాఖ పోలీసుల తీరుపై ఏపీ హైకోర్టు అలాగే సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో చివరకు సిబిఐ రంగంలోకి దిగింది. బెంగాలి విద్యార్థిని రీతూ సాహు మృతి కేసు పై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు సన్నద్ధమైంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విశాఖ పోలీసుల నుంచి సీబిఐ కు కేసు బదిలీ చేయడంతో కేసు మరో మలుపు తిరిగింది. సిబిఐ కేసు విచారణ చేపడుతూ ఉండటంతో నిజ నిజాలు బయటపడతాయని, దోషులు ఎవరన్నది తెలుస్తుందని, తన కుమార్తెకు న్యాయం జరుగుతుందని రీతు సాహు తండ్రి భావిస్తున్నారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన సిపిఐ ఇప్పటికే కేసు వివరాలను ఆరా తీసినట్లు తెలుస్తుంది. సిబిఐ కు పూర్తిస్థాయిలో ఈ కేసు వివరాలను అందించేందుకు విశాఖ పోలీసులు కూడా సిద్ధమయ్యారు. సీడి ఫైల్ సిద్ధం చేసి సిబిఐ కి తరలించారు. కేస్ ఫైల్స్, ఎండిజిటల్ ఎవిడెన్స్, సిసి ఫుటేజ్ సీబిఐకి అప్పగించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# గంజాయి రవాణాకు చెక్ పెట్టేందుకు చర్యలు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

- సెంట్రలు జైల్లో ఈగల్ టీమ్ చీఫ్ ఆకే రవికృష్ణ
- జైలు అధ్యయనంలో భాగంగా ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ జైల్లో సందర్శన
- 2,120 గంటల పాటు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా నిఘా పెట్టాం
- ఖైదీల్లో సత్ప్రవర్తన రావాలి
- జైల్లో 1800 మంది ఖైదీలు ఉండగా అందులో 1008
- గంజాయి కేసుల్లో నిందితులే ఎక్కువగా ఉన్నారు
- గంజాయి రవాణాను అరికట్టేందుకు 81 అంత రష్ట చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం



ఆంధ్రప్రదేశ్ లో గంజాయి రవాణాను చెక్ పెట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చెక్ పోస్టుల సంఖ్య కూడా పెంచినట్లు పేర్కొన్నారు. గత ఏడాది 2,120 గంటల పాటు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా నిఘా పెట్టామని అన్నారు. గంజాయి పండించకుండా డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా సక్సెస్ అయ్యామని వెల్లడించారు. అల్లూరి జిల్లా ఏజెన్సీ లో వంద శాతం గంజాయి ని డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా నాశనం చేసామని అన్నారు. విశాఖ సెంట్రల్ జైలు అధ్యయనం లో భాగంగా సెంట్రల్ జైలును ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైల్లో 1800 మంది ఖైదీలు ఉండగా అందులో 1008 గంజాయి కేసుల్లో నిందితులే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. వీరిలో చాలా మందికి ఎన్.డి.పి.ఎస్. కేసుల తీవ్రత, పర్యావసనాలు తెలీక గంజాయి కేసుల్లో చిక్కుకుంటున్నారని చెప్పారు. రెండు కంటే ఎక్కువ కేసుల్లో ఉన్న నిందితుల డేటా ఈగల్ హెడ్ క్వార్టర్స్ లో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. మారని నిందితులపై పి.ఐ.టి ఎన్.డి.పి.ఎస్. చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. విశాఖ తో పాటు ఇతర ప్రాంతాలలో ఇప్పుడు పట్టుబడుతుంది పక్క రాష్ట్రాల నుంచి నుండి తరలిస్తుందేనని వెల్లడించారు. ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్, ఆపరేషన్ హాట్ స్పాట్, ఆపరేషన్ చైతన్య వంటి ప్రత్యేక ఆపరేషన్స్ ద్వారా దాడులు నిర్వహిస్తున్నామని వివరించారు. గంజాయి వ్యాపారం చేసే వాళ్లకి పాస్ పోర్ట్ రాదని అలాగే వారికి ఉద్యోగాలు కూడా రావని చెప్పారు. వాళ్ళ పేర్లు సి.సి.టి.ఎన్. ఎస్. పోర్టల్ లోకి వెళ్తాయని అన్నారు. ఈ గంజాయి కేసుల్లో ఎక్కువగా విద్యార్థులు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యా సంస్థలు ఉన్న చోట వంద అడుగుల దూరంలో పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని అన్నారు. 40 వేల విద్యాసంస్థలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈగల్ కి ప్రతీ తల్లి ప్రతీ తండ్రి బ్రాండ్ అంబాసిడర్ ఏ అని తెలిపారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు 81 అంతరష్ట్ర చెక్ పోస్టులు పటిష్టం చేసామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4700 సస్పెక్ట్ షీట్స్ ను ఓపెన్ చేసామని తెలిపారు. గంజాయి స్మగ్లర్ల ఆస్తులను కూడా జప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 55 మంది ఆస్తులను జప్తు చేశామని వెల్లడించారు. గంజాయికి ఎక్కువగా బానిసలుగా మారిన, గంజాయి వినియోగం, అమ్మకాలు చేసే వారిపై పి.ఐ.టి. ఎన్. డి. పి.ఎస్ చట్టం - 1985 ప్రకారం మరింత కఠినంగా శిక్షలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే 850 హాట్ స్పాట్స్ ను గుర్తించామని చెప్పారు. బ్యాక్ వర్డ్ లింకేజ్, ఫ్రంట్ వర్డ్ లింకేజ్ లపై దృష్టి పెడుతున్నామని అన్నారు. వేరే రాష్ట్రాల యాంటీ నార్కోటిక్ డ్రగ్ టీమ్స్ తో ఈగల్ అనుసంధానం చేయబడుతుందని వివరించారు. ఒరిస్సా, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో ఎక్కువగా చర్చిస్తున్నామని పేర్కొన్నారు. 80 నుంచి 90 శాతం ఎక్కువగా ఒరిస్సా నుండే బ్యాక్ వర్డ్ లింక్స్ ద్వారా గంజాయి రవాణా జరుగుతుందని గుర్తించామని చెప్పారు. ఏజెన్సీలోని మావోయిస్టు ప్రభావిత 9 మండలాలు, 350 గ్రామాలలో డ్రోన్ సర్వేలెన్స్ నిర్వహించామని అన్నారు. అల్లూరి నడిచిన నేల మీద గంజాయి సాగు అన్న చెడ్డపేరు పూర్తిగా తొలగించడం జరిగిందని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా గిరిజనులకు 2024 లో 46 లక్షలు మొక్కలు పంపిణీ చేయగా ఈ ఏడాది 2 కోట్ల మొక్కలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గత ఏడాది 10 వేల 256 ఎకరాలలో మొక్కలు నాటగా, ఈ ఏడాది 35 వేల ఎకరాలు టార్గెట్ గా పెట్టుకున్నామని అన్నారు. 25 వేల మంది రైతులను మార్చాలని టార్గెట్ గా పెట్టుకున్నట్లు కూడా వివరించారు.

# ఏసీఏ క్రికెట్ స్టేడియం వేదికగా ఏపీఎల్ సందడి..



**పీఎం పాలెం, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** విశాఖ మధురవాడ ఏసీఏ - విడిసిఏ వైఎస్ రాజశేఖరరెడ్డి క్రికెట్ స్టేడియం వేదికగా ఎపిఎల్ సీజన్ - 4 అట్టహాసం గా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోమన్ నాయుడు, హీరో వెంకటేష్ హాజరై ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా టాలీవుడ్ నటి ప్రగ్యా జైస్వాల్ నృత్య ప్రదర్శన , ఏపీఎల్ సీజన్ 4 ఎంథమ్ సాంగ్ రూపొందించిన మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ పాకాల సంగీత ప్రదర్శన ప్రేక్షకులకు అద్భుతంగా అలరించాయి. ఈ వేడుకలో లేజర్, డ్రోన్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఎపీఎల్ సీజన్ 4 ప్రారంబోత్స వేడుకలకి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్,ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ ఎమ్.శ్రీ భరత్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.మాధవ్ హాజరయ్యారు. ఈ ఏపీఎల్ సీజన్ -4 ట్రోపి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీఎల్ సీజన్ బ్రాండ్ అంబాసిడర్ వెంకటేష్, ఎపీఎల్ సీజన్ లో తలపడే ఏడు జట్లు టీమ్ కెప్టెన్స్ తో ట్రోపిని ఆవిష్కరించారు. అనంతరం ఏపీఎల్ సీజన్ 4 మొదటి మ్యాచ్ లో తలపడిన కాకినాడ కింగ్స్ వర్సెస్ అమరావతి రాయల్స్ జరిగిన మ్యాచ్ ను గ్యాలరీలో కూర్చొని వీక్షించారు. ఏపీఎల్ సీజన్ ప్రారంభోత్సవ వేడుకలకి హాజరైన విద్యార్థులకు స్నాక్స్, విందు ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విశాఖ వేదికగా ఎపిఎల్ సీజన్ -4 ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఏపీఎల్ లీగ్ సీజన్ 4 విశాఖప వేదికగా కావటం చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో జరిగిన వాటికంటే అనేక మార్పులను ఎపీఎల్ సీజన్ 4 లో తీసుకువచ్చామన్నారు. గత ప్రభుత్వం క్రికెట్ ను బంధించి స్థాయిలో వుంచితే, ప్రజలకు, ప్రేక్షకులకు, ముఖ్యంగా క్రీడాకారులకు క్రికెట్ ను అందించాలనే ఆలోచనతో అనేక మార్పులు తీసుకువచ్చి ఏపీఎల్ సీజన్ 4 తో రీ లాంచ్ చేయటం జరిగిందని అన్నారు. ఏపీఎల్ సీజన్ 4 లో గెలుపు ఓటములు ముఖ్యం కాదు అని ఆంధ్ర లోని క్రికెట్ టాలెంట్ గెలవాలని ఆకాంక్షించారు. ఏపీఎల్ ద్వారా గ్రామీణ స్థాయిలో వున్న క్రీడాకారులు స్థాయిలో రాణిస్తున్నారని వైభవ్ సూర్య వంశీ లాంటి యువక్రీడాకారులు వచ్చారని, ఉత్తరాంధ్ర నుండి కూడా రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత దేశంలో క్రీడాకారుల టాలెంట్ కు ఎక్కడ కొదవ లేదు కానీ వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అలాంటి వారికి వేదిక గా ఏపీఎల్ సీజన్ 4 మారిందని అన్నారు.

విశాఖ ఎంపి శ్రీ భరత్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్, ఏపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు,గాజువాక శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మాజీ క్రికెటర్ ముండేశ్వరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో సీఎం చంద్రబాబు పర్యటన

**పాడేరు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పాడేరులో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 10.00 గం.లకు పాడేరు మండలం లగిసపల్లిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు చేరుకుంటారని..10.25 గం. లకు వంజంగి గ్రామానికి బయలుదేరి వెళ్లి 10.25 గం.ల నుంచి 11.40 గం.ల వరకు దేవాలయ సందర్శన, ఆదివాసీ దినోత్సవంలో భాగస్వామ్యం, గృహాల సందర్శన, కాఫీ తోటల్లో రైతులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటారని పాడేరు కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ తెలిపారు. 11.45 గం.ల నుంచి మధ్యాహ్నం 01.05 గం.ల వరకు ప్రజావేదిక, పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు పలు ఒప్పందాలపై సంతకాలు అనంతరం బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గం.లకు లగిసపల్లిలోని హెలిప్యాడ్ కు చేరుకొని విజయవాడకు బయలుదేరి వెళతారని కలెక్టర్ మీడియా ప్రకటనలో వెల్లడించారు.

# 24/7 మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** విశాఖ నగరంలో జరుగుచున్న 24/7 మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మంచినీటి సరఫరాను అందించే చర్యలు చేపట్టాలని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం రాత్రి ఆయన జీవీఎంసీ జోన్ – 5 పరిధిలో మాధవధారలో గల విశాఖపట్నం నార్త్ వెస్ట్ సెక్టార్‌లో ఆసియా అభివృద్ధి బ్యాంకు (%ూణదీ%) నిధులతో అమలవుతున్న 24×7 మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనులను నీటి సరఫరా విభాగం ఇంజనీరు లతో కలిసి పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ 24×7 మంచినీటి సరఫరా ప్రాజెక్టులో పెండింగ్‌లో ఉన్న పనులను గుత్తేదారు M/s నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ తక్షణమే పూర్తి చేసేటట్లు చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ కెవిఎన్ రవి కు ఆదేశించారు.నిర్ణీత గడువు తేదీ 31-12-2025 నాటికి పూర్తిస్థాయిలో ఆయా పనులను పూర్తి చేయాలని స్పష్టంగా తెలిపారు.ఇప్పటికే ప్రాజెక్టు పరిధిలో పూర్తి చేసిన మాధవధార, మురళీనగర్ మరియు మర్రిపాలెం ప్రాంతాలలో 24×7 నీటి సరఫరా ప్రారంభమైందని, ఈ ప్రాంతాల్లో ఇప్పటికే 5 వేలు మంచినీటి సరఫరా కనెక్షన్లు అందించిన వినియోగదారులకు వారు వినియోగిస్తున్న నీటి పరిమాణానికి అనుగుణంగా బిల్లులు సిద్ధం చేయవలసినదిగా సూచించారు. ఈ బిల్లులను ఈఆర్పీ మాడ్యూల్ లో నమోదు చేయుటకు తగు సాంకేతిక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వినియోగదారుల అవగాహన కోసం నమూనా (డమ్మీ) బిల్లులు ముందుగా జారీ చేయాలన్నారు. ఈ ప్రాజెక్టులో 24×7 సరఫరా ద్వారా వినియోగదారులు ఎంత నీటిని వినియోగిస్తున్నారు అనే విషయాన్ని సాధారణ పద్ధతిలో సరఫరా చేసినప్పుడు ఉన్న వినియోగ పరిమాణంతో పోల్చి, వాటి మధ్య వ్యత్యాసాన్ని అధ్యయనం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ రవి ను కమిషనర్ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు ఏడుకొండలు, మురళీకృష్ణ, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు సతీష్, సహాయక ఇంజనీరు లు రాజ్ కుమార్, సుమన్ ,నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# సమత్వ సర్వే సక్రంగా నిర్వహించాలి



**రామభద్రపురం, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సమత్వ సర్వే ప్రతి ఇంటికి వెళ్లి సమగ్రంగా నిర్వహించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ సూచించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఈ సర్వే ను నిర్వహించి ప్రతి ఇంటికి గ్రామ కంఠంలో ఉన్న స్థలాలను సక్రంగా సర్వే చేస్తే ప్రభుత్వం వారు హక్కు పత్రలు ప్రభుత్వం అనుమతిస్తుందని ఈ సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా నిష్పక్షంగా పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది సమన్యంతో సర్వే చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి వెంకటరమణ ఈవో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిలిండర్ పేలిన ఘటనలో బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

## మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున పరిహారం: మంత్రి డోలా

**విశాఖపట్నం, ఆగస్టు8, మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్ సమీపంలోని వెల్డింగ్ షాపులో గ్యాస్ సిలిండర్ పేలి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని నిర్ణయం తీసుకున్నారని, ఈ మేరకు అధికారులను సీఎం ఆదేశించారని శుక్రవారం తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందుతోందని, వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

# వీఎంఆర్డీఏ చైర్మన్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్




**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** రక్షాబంధన్ వేడుక పురస్కరించుకొని బ్రాహ్మ కుమారీస్ ప్రతినిధులు వీఎంఆర్డీఏ చైర్మన్ కి ఎం. వి ప్రణవ్ గోపాల్ గారికి తిలకం పెట్టి రాఖీ కట్టారు. శుక్రవారం వీఎంఆర్డీఏ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఈ వేడుకలు జరిపారు. బ్రహ్మ కుమారీస్ ప్రతినిధులు రూపవతి, పావని, స్మిత, అర్చన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రక్షా బంధన్ వేడుకలు అంటే సోదరుడు-సోదరి సంబంధాన్ని గౌరవిస్తుందని, అలానే ఆధ్యాత్మిక స్థాయిలో అందరి మధ్య బంధాన్ని కూడా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. రక్షా బంధన్ అనేది సోదరి-సోదరుల మధ్య మాత్రమే కాకుండా, ఆధ్యాత్మికంగా, స్నేహపూర్వకంగా, సామాజికంగా కూడా రక్షణకు చిహ్నమని పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సీఐ సతీష్ కుమార్



**బొబ్బిలి, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణ సిఐ కె సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ పార్క్ గట్టుపై ఉన్న భూ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రావణ పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొబ్బిలి సీఐ కే సతీష్ కుమార్ తమ చేతుల మీదుగా కదంబం మొక్కను నాటి నీళ్లు పోశారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. మొక్కలు కార్బన్డయాక్సైడ్ ను పేల్చుకుని ఆక్సిజన్ విడుదల చేస్తుందన్నారు. తద్వారా గాలి శుద్ధ అవుతుందన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫుల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటి దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. మానవాళి మనుగడ మొక్కలతోనే ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి అనిల్, కే సత్య రాజు, ఉపాధ్యాయులు జి.రామారావు , బాల భాస్కరరావు, ఎం గౌరు నాయుడు, కృష్ణ దాసు, సత్యం నాయుడు, రాజశేఖర్ ..తదితర గ్రీన్ బెల్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కమిషనర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** రక్షాబంధన్ సందర్భంగా విశాఖపట్నం మహారాణి పేట బ్రహ్మకుమారీల మెడిటేషన్ సెంటర్ అధినేత బ్రహ్మకుమారి సిస్టర్ శివలీల జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో కమిషనర్ చాంబర్ లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు రాఖీ ను కట్టి ,విశాఖ నగరంలో గల అన్నా చెల్లెళ్ల బంధాలు మరింత ఆదర్శంగా ఉండాలని బ్రహ్మకుమారీలు అందరూ కోరుకుంటున్నామని కమిషనర్ కు తెలిపారు. పరంజ్యోతి స్వరూపుడు పరమశివుడు మనందరికీ పరమ రక్షకుడు అనే సందేశాన్ని ఇచ్చారు. అనంతరం బ్రహ్మకుమారి ల ఆధ్వర్యంలో ఆగస్టు 23వ తేదీన కేజీహెచ్ బ్లడ్ బ్యాంక్ వద్ద 2025 రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియచేయగా సంబంధిత పోస్టర్ ను కమిషనర్ ప్రదర్శించారు .రక్తదాన శిబిర కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని బ్రహ్మకుమారి శివలీల సిస్టర్ కమిషనర్ ను కోరారు. కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా రక్తదాన శిబిరానికి వస్తానని తెలుపుతూ , రక్షాబంధన్ సందర్భంగా బ్రహ్మకుమారీ అక్క చెల్లెల్లు అందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు ,ధన్యవాదాలు తెలియజేయాలని అలాగే విశాఖ నగరంలో గల బ్రహ్మకుమారీలు అందరూ విశాఖ నగర అభివృద్ధి దిశగా పర్యావరణ పరిరక్షణకు ప్రజా అవగాహన కొరకు ప్రచార కార్యక్రమాలను నిర్వహించి మహా విశాఖ నగరపాలకు సంస్థకు సహకరించాలని బ్రహ్మకుమారి సిస్టర్ శివలీల కు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రహ్మకుమారీలు, బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల వ్యతిరేకి వైసీపీ



**చీపురుపల్లి ఆగస్టు 8 మేజర్ న్యూస్:** వైసీపీ దళితులకు వ్యతిరేకంగా పనిచేయడం జరుగు తుందని, తిరు పతిలో దళిత యువకుడు పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నామని జిల్లా టిడిపి అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లి అయన నివాసంలో విలేక రులతో మాట్లాడారు. తిరుపతిలో వైసిపి నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి కార్యాలయంలో దళిత యువకులను బంధించి, స్పృహ కోల్పోయినట్టు క్రూరంగా కొట్టడం అమానుషమన్నారు. యువకులును దారుణంగా ఇబ్బందులకు గురిచేసి తీవ్రంగా కొట్టి వీడియోలు తీసి సామాజిక మాధ్యమాలలో పెట్టి ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నారన్నారు. వైసీపీ దళిత ద్రోహి పార్టీ అని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో దారుణాలు చోటుచేసుకున్నాయన్నారు. కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి కులానికి చెందిన డాక్టర్ ని ఎలా చిత్ర హింసలు పెట్టి మరణించినట్టు చేశారని, దళిత యువకుడిని చంపి వైసీపీ నాయకులు డోర్ డెలివరీ చేసిన ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. అమాయక ప్రజలపై దౌర్జన్యాలు, రౌడీయిజం చేస్తే సహించేది లేదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.ధ్ధ అవుతుందన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫుల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటి దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. మానవాళి మనుగడ మొక్కలతోనే ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి అనిల్, కే సత్య రాజు, ఉపాధ్యాయులు జి.రామారావు , బాల భాస్కరరావు, ఎం గౌరు నాయుడు, కృష్ణ దాసు, సత్యం నాయుడు, రాజశేఖర్ ..తదితర గ్రీన్ బెల్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఆదివాసీ దినోత్సవం: కలెక్టర్



**పార్వతీపురం, ఆగస్టు 8, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంను శనివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లాలో పార్వతీపురం, సీతంపేట ఐటిడిఏ పరిధిలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. పార్వతీపురంలో ఐటిడిఏ ప్రాంగణంలో ఆదివాసి దినోత్సవం నిర్వహిస్తుండగా, సీతంపేటలో గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజనులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

## సామాజిక తనిఖీలపై నిర్ణయ యాప్ ద్వారా గ్రామసభలు



**గరుగుబిల్లి, ఆగస్టు 8, మేజర్ న్యూస్:**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం నిర్ణయ యాప్ ద్వారా గ్రామ సభలను నిర్వహించడం జరుగుతోందని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు అన్నారు.మండల పరిధిలోని నాగూ రు,తోటపల్లి, గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు పూర్తి చేసిన నేపథ్యంలో గ్రామ సభల ను నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపు నాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల్లో వ్యయం చేసిన నిధులకు సంబం ధించి సామాజిక తనిఖీలను నిర్వ హించడం జరిగిందని పేర్కొన్నారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామా ల్లో చేపట్టిన పనులను తనిఖీ చేయడం జరిగిం దన్నారు.తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ స్థాయి లో గ్రామ సభను నిర్వహించామన్నారు.గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పూర్త యిన అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతుందన్నా రు.ఈసమావేశంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభి వృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు చింతాడ రుద్రకోటేశ్వరరావు, తదిత రులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని భాగస్వామ్య సంఘాలన్నీ జయప్రదం చేయాలి

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 8 (మేజర్ న్యూస్):** నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాలను ప్రతి ఒక్క గిరిజనుడు, గిరిజన సంఘాలు, భాగస్వామ్య సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పరిరక్షణ వేదిక చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమ్మూర్తి పిలుపునిచ్చారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరుగు ఆదివాసి ఉత్సవాలకు,వేదిక లో ఉన్న భాగస్వామ్య సంఘాలన్నీ భాధ్యతగా తీసుకుని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలని కోరారు. గిరిజనులు ఆదివాసీలు ఐక్యమత్యంతో ఉన్ననాడే మనందరి కోరికలు, సమస్యలు నెరవేరుతాయని అన్నారు. ఈ మేరకు నేడు స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో జరగబోవు ఆదివాసి దినోత్సవ సంబరాలను జయప్రదం చేయాలని కోరారు.




## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 8 (మేజర్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ విజయవాడలో కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శుక్రవారం కలిశారు. వన్ టు వన్ లో భాగంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబుని కలిసి కురుపాం నియోజకవర్గం లో ప్రధాన సమస్యలపై చర్చించారు. కురుపాం నియోజకవర్గంలో రోడ్స్ కోసం నిధులు మంజూరుచేయాలని, పీఎం జన్మన్ యోజన పథకం క్రింద పి వి టి జి గ్రామాలకు బోర్స్ మంజూరు చేయాలని, శ్రీనిధి కింద మహిళా మండలి గ్రూప్స్ కి లోన్స్ మంజూరు వచ్చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు. అలాగే నియోజకవర్గంలో పెండింగ్ లో వున్న నాడు నేడు పనులకు నిధులు మంజూరు చేయాలని, ఏజెన్సీ ప్రాంతానికి ప్రధానంగా ఉన్న భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 100 పడకల ఆసుపత్రి కోసం నిధులు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో అడవి ఏనుగుల సమస్య తీవ్రంగా ఉన్నదని, కాబట్టి కుంకి ఏనుగులను కురుపాం నియోజకవర్గం పంపించాలని, అలాగే ఏనుగులు వలన నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో అలాగే హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ లను నియమించాలని కోరారు. అలాగే కొమరాడ మండలం లో ఉన్న పూర్ణపాడు లాబెసు వంతెనను త్వరగా పూర్తి చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 కి బదులు కొత్త జీవో తెచ్చి గిరిజనులకు ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై సమస్యలన్నింటిపై సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు.

## గొట్టివలసలో సామాజిక తనిఖీలపై గ్రామసభ



**గరుగుబిల్లి, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గొట్టి వలస గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం శుక్రవారం గ్రామ సభల ను నిర్వహించారు.ఈమేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ బోను చంద్రి నాయుడు అధ్యక్షన గ్రామ సభను నిర్వహించారు.ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు పూర్తి చేసిన నేపథ్యంలో గ్రామ సభ ను నిర్వహించారు.ఈసందర్భంగా డి ఆర్ పి మాట్లాడుతూ గ్రామ పంచా యతీల పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల్లో వ్యయం చేసిన నిధులకు సంబం ధించి సామాజిక తనిఖీలను నిర్వ హించడం జరిగిం దని పేర్కొన్నారు.సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామా ల్లో చేపట్టిన పనులను తనిఖీ చేయడం జరిగిం దన్నారు.తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ స్థాయి లో గ్రామ సభను నిర్వహించామ న్నారు.గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పూర్త యిన అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈసమావే శంలో సాంకేతిక సహాయకులు ఎం ఉమ, క్షేత్ర సహాయకులు నల్ల సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 8 (మేజర్ న్యూస్):** నేడు జరగబోవు ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాలకు ప్రతి ఒక్క గిరిజన యువత, ఆదివాసి గిరిజన సంఘాలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆదివాసి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గుమ్మ లక్ష్మీపురంలో నిర్వహించబోవు ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి మండల ఆదివాసి సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ లు మరియు గిరిజన నాయ కులు, రాజకీయ నాయకులు, ప్రజలు అందరూ హాజరై మన ఐక్యతతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వినయపూర్వకంగా కోరుచున్నామని, అలాగే ప్రతి ఊరు నుంచి 50 మందికి తక్కువ లేకుండా డప్పులు వాయిద్యాలతో రావాల్సిందిగా విన్నవించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు తాసిల్దార్ ఎన్.శేఖరం, మండంగి రమణ, పత్తిక ప్రసాదరావు, పాలక క్రాంతి కుమార్, పి.శంకర్రావు, మూటక చలపతిరావు, బోత్తాడ గౌరీ శంకర్రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివకుమార్, జనసేన కురుపాం నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేష్, ఉదయ్ కిరణ్, నాగభూషణరావు, నిమ్మక సింహాచలం, బిడ్డక నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



**గరుగుబిల్లి, ఆగస్టు 8 ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భం గా వరలక్ష్మీ వ్రతాలను ఘనం గా నిర్వహించారు.శ్రావణ శుక్రవారం మూడవ శుక్రవారం సంద ర్భంగా వరలక్ష్మీదేవికి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వరలక్ష్మి వ్రతం సందర్భం గా అమ్మవారికి భక్తులు స్తోమతను బట్టి బంగారు కాసు,పళ్ళు, పిండివంటలను సమ ర్పించి వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిం చారు.మండల పరిధిలోని గరుగు బిల్లి, పెద్దూరు,రావుపల్లి, కొత్తపల్లి, రావివలస, నాగూరు, దళాయివలస, గొట్టివలస, గిజబ, ఉల్లిభద్ర, శివ్వాం, తదితర గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాల ను నిర్వహించారు.అదే విధంగా మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు



**లక్కవరపుకోట, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** మండలం లో శ్రవణ శుక్రవారం సందర్భంగా ప్రతి గ్రామం లోనూ మహిళలు భక్తి శ్రద్ధ లతో వరలక్ష్మి వ్రతాలూ నిర్వహించడం జరిగింది తమ శక్తి కొలది అమ్మ వారికి అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి సకల సౌభాగ్యములు ప్రసాదించాలని లక్ష్మి దేవి ని వేడు కున్నారు ఎల్ కోట మేజర్ పంచాయతీ సంగం వీధిలో గల రామాలయం లో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో సమోహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ హరి శర్మ వ్రత విశేషాలు తెలియజేయడ ము జరిగింది ఒకప్పుడు శ్రావణ పౌర్ణమి నాటికీ ముందు వచ్చే శుక్రవారం వర లక్ష్మి వ్రతం చేసుకోవాలి అని ఒకానొకప్పుడు పార్వతి దేవి స్త్రీ లకు సకల సౌభాగ్యములు ఇచ్చే వ్రతం చెప్ప మని కోరగా అప్పుడు పరమ శివుడు ఈ వ్రతం గురించి పార్వతి దేవికి వివరించారు అని పూర్వం చారు మతి దేవి కలలోలక్ష్మి దేవి కనిపించి ఈ వ్రతం చేయమని తద్వారా సకల సంపదలు కలుగుతాయి అని చెప్పిన కదను భక్తలకు వివరించారు ఈ వ్రతం సందర్భంగా గ్రామాలలో మహిళలు సంప్రదాయ బద్ధంగా తయారు అయి సందడి చేస్తూ భక్తి వాతావరణం నెల కొల్పారు

# డీవార్మింగ్ డే కార్యక్రమానికి ఏర్పాట్లు



వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్

**గరుగుబిల్లి,ఆగష్టు 8, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న డీ వార్మింగ్ డే కార్య క్రమానికి ఏర్పాట్లు చేస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్ వెల్లడించారు.మండల కేంద్రం లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.పిల్లల్లో నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించడం జరుగుతుందన్నారు. జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు తగు చర్యలు చేపడుతున్నా మన్నారు.ఆయా శాఖల అధికారుల సమన్వయంతో డీ వార్మింగ్ డే కార్య క్రమాన్ని విజయవంతం చేయనున్నా మని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.ముఖ్యంగా సంవత్సరము నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలు,విద్యార్థులకు ఈనెల 12న అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల, కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు.1 నుండి 2 సం పిల్లలకి సగం మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలి,2 నుండి 3 సం పిల్లలకి పూర్తి మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాల న్నారు.3 నుండి 19 సంవత్సరాల వరకు పూర్తి మాత్ర బాగా నమలాల న్నారు.పిల్లల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత,పోషకాల లోపం,ఆకలి మందగించడం,కడుపునొప్పి,వాంతులు,వికారం,విరేచనాలు,బరువు తగ్గడం సమస్యలు ప్రబలు తాయ న్నారు.అదేవిధంగా చేతులు పరి శుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు



**తెర్లాం, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరలక్ష్మి వ్రత పూజలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు శ్రావణ శుక్రవారం మూడో వారంలో జరుపుకునే వరలక్ష్మి వ్రత పూజలు ప్రతీ ఇంటా మహిళలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఇష్టదైవం అష్టలక్ష్మి చిత్ర ప్రతిమలకు కుంకుమ చందన పుష్పాలు అలంకరించి కదువిందు గా పలు రకాల పండ్లు పాయసాలు కుడుములు వగైరా వంటకాలు ఏర్పాటు చేసి ఆ లక్ష్మీ తల్లిని మనసారా వేడుకున్నారు .అలాగే అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు కలుగజేసి తమ ఇం ట సిరిసంపదలతో కలకలలాడుతూ ఉండాలని ఆ వరలక్ష్మి తల్లిని వేడుకని ఘనంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా ముత్తైదువులకు తాంబూలాలు సమర్పించుకొని తమ ఇష్టదైవమైన లక్ష్మీ తల్లి ఆశీర్వచనాలు కోసం వారి దగ్గర ఆశీస్సులు అందుకొని నిండుగా మెండుగా పూజలు ఆచరించి ఆ లక్ష్మీ తల్లినే ప్రార్థించి పుస్తక పఠనం చేసి ఆరాధించుకున్నారు. తెర్లాం పెరుమాలి ఆమిటి అరసబలగా చీకటిపేట గ్రామాల్లో లక్ష్మీదేవి విగ్రహారాధన చేసి ఆ తల్లికి నూతన వస్త్రాధారణ బంగార రజిత కానుకలు సమర్పించి వరలక్ష్మి వ్రత పూజలు విజయవంతంగా జరుపుకున్నారు

# టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని 11న ధర్నా




**బొబ్బిలి, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ ఈనెల 11న మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి.శంకరరావు చెప్పారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించక పోయినప్పటికి బ్యాంకులు బలవంతంగా లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు కట్ చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలో ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేశారని, నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి మౌలిక సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లను అప్పగించకపోవడంతో పేదలు అద్దె ఇళ్లలో నివాసముంటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి మౌలిక సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ ఈనెల 11న మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామన్నారు. ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యుగంధర్, వాసు ఉన్నారు.

# అక్రమ నాటు తుపాకులపై కఠిన చర్యలు
## బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు



**బాడంగి, ఆగష్టు 8 (మేజర్ న్యూస్):** మండలంలోని గూడుపు వలస గ్రామపంచాయతీ పరిధిలోని మధుర గ్రామం రావివలస, గదభవలస గ్రామాల్లో శుక్రవారం పోలీసులు విస్తృత కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ చర్యను బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు ఆధ్వర్యంలో, బాడంగి ఎస్ఐ జె. తారకేశ్వరరావు మరియు 30 మంది పోలీసు సిబ్బంది సంయుక్తంగా చేపట్టారు. సీఐ నారాయణరావు మాట్లాడుతూ, లైసెన్స్ లేకుండా నాటు తుపాకులు భద్రపరిచిన వారు స్వచ్ఛందంగా పోలీస్‌స్టేషన్‌కు అప్పగిస్తే ఎటువంటి కేసు నమోదు చేయబోమని స్పష్టం చేశారు. అయితే, పోలీసులు తనిఖీల్లో అక్రమ తుపాకులు దొరికితే, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రాఖీ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి హయగ్రీవ జయంతి విశిష్టతపై ప్రవచనం
## వేద పండితుల కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతిష్య బ్రహ్మ వేమ కోటి



**తెర్లాం ఆగష్టు 8 (మేజర్ న్యూస్):** రాఖీ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి విశిష్టతపై జ్యోతిష్య బ్రహ్మ వేమకోటి లక్ష్మి నరసింహా స్వామి శర్మ ప్రవచన కార్యక్రమం శుక్రవారం స్థానిక కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జ్యోతిష్య బ్రహ్మ వేమకోటి లక్ష్మీ నరసింహా స్వామి శర్మ మాట్లాడుతూ మన హిందూ సంప్రదాయ ప్రకారం శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమిగా హయగ్రీవ జయంతిగా జరుపుకుంటాం అని అన్నారు. ఉత్తర భారత దేశంలో రాఖీ పౌర్ణమి రక్షాబంధనగా పేర్కొంటారని ఆయన తెలిపారు. సోదరి తన సోదరుడికి పూర్తి సంవత్సరం అది చేసే ప్రతి మంచి పనుల్లో విజయం చేకూరాలని చెల్లెలు అన్నయ్యకు రాఖీ కడుతుంది .రాఖీ కట్టిన సోదరికి జీవితాంతం నేను నీకు రక్షణగా ఉంటానని సోదరుడు సోదరికిచ్చే భరోసాగా భావించే పండగ ని అన్నారు. అదేవిధంగా శ్రావణమాసంలో వచ్చే పూర్ణమను శ్రావణ పూర్ణిమ లేదా జంధ్యాల పూర్ణిమ దీన్నే రాఖీ లేక రక్షాబంధన్ పండుగ కూడా పిలుస్తూ ఉంటారు. అన్న చెల్లెలు లేదా అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచికగా ఈ పండగను ఉత్తర పశ్చిమ భారతదేశంలో వైభోపేతంగా జరుపుకుంటారని అన్నారు. ప్రస్తుతం తూర్పు దక్షిణ ప్రాంతాలను కలుపుకుంటూ దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ రాఖీ పౌర్ణమి అందరికీ ఆనందం ఇచ్చే పౌర్ణమి గా వర్ణింపగా తప్పదు అన్నారు ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే ఈ పండగ రోజున జంధ్యాల ధరించేవారు నూతన జంధ్యాలు ధరిస్తారు బ్రాహ్మణులు నూతన యజ్ఞోపవీత ధారణలో చేసి విద్యార్థులకు వేద పట్టణం ప్రారంభిస్తారు వేద పండితులు వేదాలను వల్లె వేయడం అంటే ఆ వృత్తిని ప్రారంభించడం ప్రారంభ బుక్కును చివరి బుక్కును ఇదే రోజున పాటించడం చేస్తారని తెలిపారు. రక్షాబంధన్ లేక రాఖీ పండుగ శ్రావణ పూర్ణిమ నాడు హయగ్రీవ జయంతిని జరుపుకోవడానికి సాక్షాత్ శ్రీమన్నారాయణ దు రాక్షసులను సంహరించి దేవతలను కాపాడి వారికి ఆనందం కలిగించే హయగ్రీవ అవతారం ఎత్తి ఇదే రోజు కావడం వలన దానిని హైగ్రీవ జయంతిగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తున్న ఆచారంగా భావించి వచ్చిన అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలు గ్రామాల పండిత పామరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం కుంకుమ పూజలు, అభిషేకాలు




**రామభద్రపురం, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** మండలంలోని పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. వేకువ జాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. రామభద్రపురం సాయి నగర్ కనకదుర్గ దేవాలయంలో పురోహితులు విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో కూడిన అభిషేకాలతో పాటు కుంకుమార్చన పూజలను నిర్వహించారు. అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించడంతోపాటు అమ్మవారికి కనకధారా స్తోత్రం తో పాటు దేవీ ఖడ్గమాలను నిర్వహించారు. అదే విధంగా మూడోవ శ్రావణ శుక్రవారం వ్రత పూజలు ఘనంగా జరిగాయి. అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు లలితా సహస్రనామాలను కూడా మహిళలు భక్తిపారవస్యంతో నిర్వహించారు. అదే ప్రాంగణంలో ఉన్న కనకదుర్గ అమ్మవారి కూడా పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజలను నిర్వహించారు. . కుంకుమ పూజలతో ప్రధాన అర్చకులు విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రావణమాసపు వ్రత మహత్యాన్ని ప్రధాన అర్చకులు విశ్వనాథ్ శర్మ భక్తులకు వివరించారు. కుంకుమార్చన పూజలతో పాటు దేవి ఖడ్గమాలను కూడా నిర్వహించడంతోపాటు భక్తులకు తీర్థప్రసాదాలను కూడా అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్త విద్యాసాగర్ అన్ని ఏర్పాట్లు చేశారు

# ల్యాండ్ పుల్లింగ్ పేరుతో కూటమి భూదోపిడి : సిపిఎం



**ఆనందపురం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ల్యాండ్ పుల్లింగ్ పేరుతో పేద రైతుల సాగుభూములను స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వినియోగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని సిపిఎం నాయకులు, 78వ వార్డు కార్పొరేటర్ గంగారావు ఆరోపించారు. శుక్రవారం ఆయన ఆనందపురం మండలంలోని శొంఠ్యం పంచాయతీ మిందివానిపాలెం, కనమాం పంచాయతీ గోరింట, భీమన్నదొరపాలెం, గిడిజాల, తంగుడుబిల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. గత వైసీపీ ప్రభుత్వంలోనూ ఇలాగే వందల ఎకరాల సాగుభూములను స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిపారని, ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తోందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ల్యాండ్ ఫిల్లింగ్ పేరుతో సాగుభూములను నాశనం చేస్తున్నారని తెలిపారు. గిడిజాల రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 258లో 309.18 ఎకరాలు, గోరింటలో సర్వే నంబర్ 108లో 198.31 ఎకరాలు, శొంఠ్యం సర్వే నంబర్ 347/పి 251.55 ఎకరాలు, భీమన్నదొరపాలెంలో సర్వే నంబర్ 1లో 122.53 ఎకరాలు, పద్మనాభం మండలం కొవ్వాడలో 250.52 ఎకరాలు, అనకాపల్లి జిల్లా సబ్బవరంలో 175.42 ఎకరాలు, ఆ మాట జంగాలపాలెంలో 141.01 ఎకరాలు, ఏ.శిరసపల్లిలో 371.75 ఎకరాలు, నాల్లరేగుడిపాలెంలో 27.37 ఎకరాలు, పైడివాడ అగ్రహారంలో 28.14 ఎకరాలు, తగరంపూడిలో 4 ఎకరాలు, విజయనగరం జిల్లా డెంకాడలో 20.41 ఎకరాలు, భోగాపురం మండలం రావాడలో 5 ఎకరాలు ల్యాండ్ పుల్లింగ్ కింద ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 4న కొవ్వాడ, సెప్టెంబర్ 6న గిడిజాల, సెప్టెంబర్ 9న గోరింట, సెప్టెంబర్ 11న భీమన్నదొరపాలెంలో గ్రామసభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు సేకరించనున్నట్లు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసిందని తెలిపారు. అనంతరం అక్టోబర్ 3 నుండి 18 వరకు విచారణ జరిపి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతుందని చెప్పారు. రైతుల భూములను అమ్మి విశాఖ మెట్రో రైలుకు నిధులు సమకూర్చాలని ప్రభుత్వం యోచిస్తోందని గంగారావు ఆరోపించారు. పర్యావరణాన్ని పాడుచేసి, పంట తోటలను తొలగించి అభివృద్ధి పేరుతో దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.

## స్వర్ణాభరణ అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాస ప్రత్యేక పూజలు భాగంగా శ్రావణమాస మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకాన్ని, క్షీరాభిషేకాన్ని వేద పండితులు ఉభయ దాతలచే శాస్త్రోత్తముగా జరిపించారు. అనంతరం అమ్మవారిని స్వర్ణ కిరీటం, కవచంతోపాటు వివిధ స్వర్ణభరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వర్ణభరణ అలంకరణలో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన శ్రావణ లక్ష్మి ప్రత్యేక పూజలు 85 మంది ఉభయ దాతలు పాల్గొన్నట్టు ఆలయ వర్గాలు తెలిపాయి.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలు



**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం వన్ టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా మూడవ శుక్రవారం అమ్మవారు పట్టు వస్త్రా అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ కు తెల్లవారు జామున 5 గంటలకు శుద్ధ జలం, పాలు, పెరుగు, తేనె,గంధం,పసుపు,కుంకుమ వివిధ రకాల పండ్ల రసాలతో సహా108 ద్రవ్యములతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వ హించిన అనంతరం అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అమ్మవారు పట్టు వస్త్ర అలంకరణ లో 108 బంగారు పుష్పాలతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి కలగకుండా ఆలయ సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.

# ఘనంగా ఏపీఎల్ ప్రారంభం...

### - సందడి చేసిన సినీ హీరో వెంకటేష్



**పిఎం పాలెం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** విశాఖ వేదికగా ఏ సి ఏ వి డి సి ఏ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం ఏ పీ ఎల్ 2025 ను ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిలుగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, కేశినేని చిన్ని పాల్గొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఏపిఎల్ – 25 విశాఖ వేదిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గతం ప్రభుత్వంలో జరిగిన విధానం కన్నా ఈసారి మెరుగైన విధంగా ఏ సి ఏ ఏర్పాట్లు చేసిందని, ఐతే ఈ టోర్నమెంట్ లో మొత్తంగా 7 టీమ్స్ పాల్గొంటున్నాయని, రానున్న రోజుల్లో 12 టీమ్స్ గా పెంచే విధంగా ఏసిఏ కృషి చేయాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులకు ఇది సరైన అవకాశమని, శ్రీకాకుళం లాంటి జిల్లా నుంచి కూడా ఈ ఏపీఎల్ లో అదే అవకాశం దక్కిందన్నారు. అలాగే క్రికెట్ కు ఉన్న క్రేజ్ మరే క్రీడలకు లేదని అలాగే మిగిలిన క్రీడలకు కూడా మనం ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త చిన్న శ్రీను



**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ఈరోజు వేపగుంట,చీమలపల్లి గ్రామంలో మీనాక్షి కన్వెన్షన్స్ నందు పీతల అప్పల రాజు కుమార్తె వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన,వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను). ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం 98వ వార్డు ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోట నగేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాపు నేతలు.



**పాయకరావుపేట, ఆగస్ట్ 8, మేజర్‌న్యూస్:** జనసేన సీనియర్ నాయకులు,జిల్లా గ్రంధాలయాలు సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ పుట్టినరోజు సందర్భంగా కాపునాడు తరఫున కాపు నేతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాపు నేతలు తోట నగేష్ చేత కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడు కొమిరాల నాగార్జున,చిక్కాల శ్రీనివాసరావు,కంభంపాటి రమణ,జగతా బ్రదర్స్,కోసూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం



**దేవరాపల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా దేవరాపల్లి మండలానికి చెందిన నలుగురు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. మాడుగులలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డైరెక్టర్లుగా బంధం అప్పలరాజు, చౌడువాడ వెంకట సత్యవతి, అల్లం కుమారి, పైడి మధుసూదన్ రావులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని మండల కూటమి నాయకులు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు తదితరులు సత్కరించారు.

# ఏడు నెలల ఆవేదన.. పట్టణ అధికారులు..

- పాము కాటుకు గురైన దళిత మహిళ క్షోభ
- పరామర్శించిన వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధులు
- అధికారులు చర్యలు చేపట్టండి.. లేనిచో
- కలెక్టరేట్ వద్ద ప్రత్యక్ష ఆందోళనకు దిగుతాం



**నరసన్నపేట, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** పాము కాటుకి గురై చికిత్స పొందుతున్న ఉపాధి హామీ మేట్ దివ్వల ఆదిలక్ష్మిని ఆం.ప్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరావు సింహాచలం నరసన్నపేట ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. జలుమూరు మండలం టెక్కలిపాడు గ్రామానికి చెందిన దళిత మహిళ గురువారం ఉదయం పెరటిలో వంట కోసం కట్టెలు తీస్తుంటే విషపు పాము కరిచిందని తెలిపింది. బుధవారం రాత్రి తమ పెరటి వైపు ఉన్న సాగుభూమి చుట్టూ ఉన్న గట్టు తెగగొట్టి దమ్ము చేయటం వలన అక్కడ ఆవాసం కోల్పోయిన పాము తమ పెరటిలోకి వచ్చి ఉంటుందని ఆమె తెలిపారు. ముప్పై సంవత్సరాల క్రితం నిర్మించిన తమ పెరటి పునాదిని చెంచల కృష్ణమూర్తి అనే రైతు జేసీబీతో పెకిలించి సుమారు సెంటు స్థలాన్ని తమ భూమిలో కలుపుకోవటం వలన పొలం తాలూకా నీరు తమ ఇంటి పునాదులను బలహీన పరుస్తూ పొలం లోని విషపు జీవులు తమ పెరటిలోకి స్వేచ్ఛగా వచ్చేస్తున్నాయని ఆమె తెలిపారు. బుధవారం రాత్రే కృష్ణమూర్తి కుమారుడు ట్రాక్టరుతో మా స్థలంలో దమ్ము చేయడం ఆపాలంటూ అడ్డుకున్నందుకు ట్రాక్టర్‌తో గుద్దాదని, అడ్డు తొలగకపోతే చంపేస్తానని బెదిరించాడని ఆమె తెలిపారు. 7 నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమ గోడు ఎవరూ పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరావు సింహాచలం మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం నిస్సహాయ దళితుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేసారు. వెంటనే అధికారులు తగిన చర్యలు చేపట్టకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో సి ఐ టి యు జిల్లా నాయకులు ఆర్. సురేష్ బాబు, పోలాకి మండల కన్వీనర్ కాల నర్సింహులు ఉన్నారు.

# జైలుకి అలవాటు పడిపోయిన వైసీపీ నేతలు

**టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి**



**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** యావత్ రాష్ట్రమంతా కూడా అద్భుతమైన మెజారిటీతో కూటమి పాలన కోరుకున్నారు. ఐదు సంవత్సరాలు పాలించమని పీఠాన్ని అప్పజెప్పారు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . ప్రజలు ఇచ్చిన తీర్పుని వైసీపీ నేతలు గౌరవించాలి.అలా కాదు నీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తామంటే ప్రజాస్వామ్యంలో చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు.

# ఆగస్టు 12 డీ-వార్మింగ్ డే

**- జిల్లాలో 4.11 లక్షల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత**



**శ్రీకాకుళం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం - పాఠశాల ఆరోగ్య పథకంలో భాగంగా జిల్లాలో ఆగస్టు 12న డీ-వార్మింగ్ డే, ఆగస్టు 20న మాప్-అప్ డే నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆమె తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, డి వార్మింగ్ డే సందర్భంగా జిల్లాలోని 4,11,258 మంది పిల్లలకు ఆల్బెండజోల్ (400 మి.గ్రా.) మాత్రలు ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న 3,296 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 3,34,723 మంది విద్యార్థులకు, 2,715 మంది స్కూలు వెళ్ళని పిల్లలకు, అలాగే 3,358 అంగన్వాడీ కేంద్రాల్లోని 73,820 మంది 1%-%5 సంవత్సరాల పిల్లలకు ఈ మాత్రలు వేయనున్నారు. జిల్లాకు అవసరమైన 5,03,800 ఆల్బెండజోల్ మాత్రలు అందినట్లు డాక్టర్ అనిత తెలిపారు. మండల వారీగా పి.హెచ్.సి. వైద్యాధికారులు, ఎం.పి.డి.ఒ., ఎం.ఇ.ఒ., సి.డి.పి.ఒ., సి.ఆర్.పి. పర్యవేక్షణలో ఆగస్టు 8 నాటికి అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఒక ఆరోగ్య సిబ్బందిని పర్యవేక్షకుడిగా నియమించారని తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు వేయనుండగా, అంగన్వాడీ కేంద్రాల్లో వయస్సు ప్రాతిపదికన మాత్ర మోతాదులు నిర్ణయించినట్లు తెలిపారు. ఔషధానికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, ఒకవేళ ఉంటే వెంటనే సమీప పి.హెచ్.సి.ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, విద్యా, అంగన్వాడీ శాఖల సమన్వయంతో పాటు ఆషా కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంఘాల సహకారంతో విజయవంతంగా నిర్వహించనున్నట్లు డాక్టర్ అనిత తెలిపారు. సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్రావు కూడా ఉన్నారు.

# శ్రీకాకుళంలో "జ్ఞాన ప్రవచన యజ్ఞం"

**చిన్మయ మిషన్ స్వామి పరాత్మానంద సరస్వతి.**



**శ్రీకాకుళం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ఉపనిషత్, మహాభారతంపై, జ్ఞాన ప్రవచన యజ్ఞం, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు జరగనున్నాయని, చిన్మయ మిషన్ నిర్వాహకులు, స్వామి పరాత్మానంద సరస్వతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బాపూజీ కళామందిరంలో ఆగస్టు 18 (సోమవారం) నుండి ఆగస్టు 23 (శనివారం ) వరకు జారుతాయని, ఢిల్లీ చిన్మయ మిషన్ నిర్వాహకులు, స్వామి చిద్రూపానంద సరస్వతి వారిచే ఉదయము ఉపనిషత్తు, సాయంత్రం మహాభారతము, ప్రవచనము జరుగుతాయన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగముగా సోమవారం సాయంత్రం ఐదున్నర గంటలకు శోభాయాత్ర, స్థానిక ఏడురోడ్ల కూడలినుండి, బాపూజీ కళామందిర్ వరకు కొనసాగుతుందని, నగర ఆధ్యాత్మిక ప్రేమికులు, సేవకులు పాల్గొని, భగవంతుని కృపకు పాత్రులుకాగలరన్నారు.

# సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకు రండి

**- పలువురు పార్లమెంట్ సభ్యులు బీజేపీజిల్లా అధ్యక్షులు సిరిపురంకు సూచన**

**- హస్తినలో సిరిపురం సుడిగాలి పర్యటన**







**కొత్తూరు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** జిల్లా లో ఎటువంటి సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని వస్తే వాటిని పరిష్కారం అయ్యేలా చూస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావుకు ఢిల్లీలో పలువురు పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రులు తెలియ జేశారు. జిల్లా బీజేపీ అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటి సారిగా ఆయన సతీమణి త్రివేణి తో కలసి దేశ రాజధాని హస్తినలో సుడిగాలి పర్యటన లో పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రుల కలిశారు. అంతకు ముందు కేంద్ర పార్టీ కార్యాలయం లో జాతీయ సంఘటనా మంత్రి బి యల్ సంతోష్ ను మర్యాద పూర్వకంగా సిరిపురం దంపతులు కలిశారు. పార్టీ విషయాలు, పటిష్టత తీసుకోవాల్సిన చర్యలు పై కొద్ది సేపు చర్చించారు. అనంతరం ఒంగోలు యంపి యం శ్రీనివాసరెడ్డి, విశాఖ యంపి భరత్, విజయనగరం యం పి కలిశెట్టి అప్పలనాయుడు , గుజరాత్ కు చెందిన పలువురు యంపి లను మర్యాద పూర్వకంగా కలశారు. ఈ నేపథ్యం లో రాష్ట్రనికి చెందిన కేంద్ర మంత్రులు , కింజరాపు రామ్మోహన్నాయుడు, లావు శ్రీకృష్ణదేవరాయులు కలిశారు. జిల్లా సమస్యలు పై మాట్లాడారు. పాతపట్నం నియోజకవర్గం పర్యటనకు వచ్చినప్పుడు సమాచారం లేకపోవడం వలన మిమ్మల్ని కలవలేక పోయానని సిరిపురం మంత్రి రామ్మోహన్నాయుడుతో చెప్పగా భవిష్యత్ లో ఇటువంటి జాప్యం జరగకుండా చూస్తానని మంత్రి చెప్పారని సిరిపురం వెల్లడించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని మంత్రులు చెప్పారని సిరిపురం తెలిపారు. సిరిపురం హస్తిన పర్యటన పార్టీ తో తత్సంబంధాలు ఏర్పడతాని, జిల్లా లో పార్టీ పటిష్టత ఎంతో దోహద పడతాయాన్ని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ప్రధాని మోడీ పదకొండేళ్ల పాలనపై జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు మండల, మరియు జిల్లా కమిటీ నేతలు గ్రామాల్లో చేపట్టిన ప్రచార కార్యక్రమాలు విజయవంతం కావడం జిల్లా పార్టీ సంతోషం వ్యక్తం చేస్తుంది. గతం కంటె బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లోనికి వెళ్లి విస్తృతం గా ప్రచారం చేస్తున్నారు.

## గణపర్తిలో సుపరిపాలనలో తొలి అడుగు



**మునగపాక, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి, చెర్లోపాలెం గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం అను కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెంటకోట విజయ్ అధ్యక్షతన నిర్వహించారు,ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనువాసరరావు జిల్లా మహిళ అధ్యక్షులు ఆడారి మంజు పాల్గొన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలకు తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకంలు గురించి లు గురించి ప్రజలకు వివరించి, ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలంటే, మరలా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారములు అన్ని వర్గాలు వారికి సరైన పద్ధతిలో పారదర్శకంగా పథకములు నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు వివరించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కాండ్రేగుల శంకర్, యూనిట్ ఇంచార్జి కర్రి రామ నాగేశ్వరరావు,గణేష్, గోపి, ఎదురు రాము,ఎల్లపు శంకర్, దారబాబు, చదరం శంకర్, పల్లా రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### తోట నగేష్ జన్మదినం సందర్భంగా

## గజమాలతో సత్కారం



**పాయకరావుపేట, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** జనసేన సీనియర్ నాయకుడు,జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జన్మదిన వేడుకలు పాయకరావుపేటలో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు తోట నగేష్ చేత కేక్ కట్ చేయించి గజమాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పేదలకు వస్త్రాలు,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ముత్యాల నాయుడు,ఇండియన్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత గారా ప్రసాద్,సమతా గ్యాస్ ఏజెన్సీ అధినేత రాయి రమేష్,రాయి కిషోర్,బోడపాటి మేఘ రంజన్,ఇంజరపు నరసింహమూర్తి,ఇంజరపు సూరిబాబు,పెంకె శ్రీను,గొంతిన అనిల్,జగత శ్రీధర్,ముక్కుడుపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో కుటుంబ సమేతంగా వరలక్ష్మి వ్రతం

### భక్తి, ఆనందం కలిసిన పండుగ వాతావరణం



**అచ్యుతాపురం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** శ్రావణ మాస శుక్రవారమైన నిన్న అచ్యుతాపురం మండలంలో వరలక్ష్మి వ్రతం ఘనంగా, భక్తి శ్రద్ధలతో జరిగింది. తెల్లవారుజామున నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రాలు, ఆభరణాలతో సజ్జమై, ఇళ్లలో శుభ్రత, అలంకరణలు పూర్తి చేసి పూజా కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించిన కలశాన్ని ఏర్పాటు చేసి, పండ్లు, నైవేద్యాలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా అనేక కుటుంబాలు సమేతంగా వ్రతంలో పాల్గొని, కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు. పెద్దలు, పిల్లలు, మహిళలు అందరూ పూజా కార్యక్రమంలో మమేకమై ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఇళ్లలో మంత్రోచ్చారణలు, మంగళ వాద్యాలు, దీపాల కాంతులు ఒక పండుగ హావభావాన్ని తీసుకొచ్చాయి. పూజ అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి జ్ఞాపకార్థం ఫోటోలు దిగుతూ, పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. కొంతమంది కుటుంబాలు పంచదార, నైవేద్యాలను పక్కింటివారికి పంచి స్నేహభావాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో, పట్టణంలో పూల సువాసనలు, దీపాల వెలుగులు, భక్తి గీతాలతో వరలక్ష్మి పూజా వేడుకలు మరింత వైభవంగా నిలిచాయి. వ్రతంలో పాల్గొన్న మహిళలు "వరలక్ష్మి అమ్మవారి ఆశీర్వాదంతో ఇల్లు ఐశ్వర్యంతో, సుఖసంతోషాలతో నిండిపోవాలని కోరుకున్నాం" అని తెలిపారు. అచ్యుతాపురంలో జరిగిన ఈ వేడుకలు భక్తి, ఆనందం కలిసిన పండుగగా నిలిచాయి.

## జిల్లా జట్టుకు ఎంట్రీ

### బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్



**అచ్చుతాపురం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** నునపర్తి శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 10న (ఆదివారం) ఉమ్మడి విశాఖ జిల్లా సబ్ జూనియర్ (అండర్-16) బాల, బాలికల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రకటించింది. అదే రోజు సీనియర్ స్త్రీ, పురుషుల సెలక్షన్ ట్రయల్స్ కూడా జరుగనున్నాయి.సబ్ జూనియర్ విభాగంలో పాల్గొనదలచిన క్రీడాకారులు 02-01-2010 తర్వాత జన్మించినవారై ఉండాలి. ఈ సెలక్షన్స్‌లో ఎంపికైనవారు ఈ నెల 29, 30, 31 తేదీల్లో ప్రకాశం జిల్లా చేబ్రోలులో జరిగే ఆంధ్ర రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పోటీల్లో విశాఖ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. క్రీడాకారులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు పిలుపునిచ్చారు.

## తెనుగుపూడిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**దేవరాపల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం శ్రీకృష్ణ న్యూరో సెంటర్ డాక్టర్ గోవింద సిరిపురపు నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి 90 మంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మలిపిరెడ్డి రామ్ చరణ్, జనసేన పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మెడికల్ క్యాంపు ఆర్గనైజర్ జాజిమొగ్గల అర్జునరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐదోవ షెడ్యూల్‌లో చేర్చాడమే నిజమైన ఆదివాసీ దీనోత్సవం




**వి మాడుగుల, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మాడుగుల మండల శంకరం పంచాయతీలో తాడివలస రాయిపణుకు వద్ద శుక్రవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఆదివాసి గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్డ్ లో చేర్చడమే నిజమైన ఆదివాసీ దినోత్సవమని అన్నారు కూటమి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదశగా చర్యలు చేపాట్టాలని కోరారు జిల్లా వ్యాప్తంగా 320 ఆదివాసి గిరిజన గ్రామాలను ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని డిమాండ్ చేసారు షేడ్యూల్డ్ ఎరియా లో కలప నందున ఇక్కడ నివసిస్తున్న ఆదివాసీల భూములు అడవులకు రక్షణ లేదదన్నారు గిరిజనేతర పెత్తందారులు మైనింగ్ మాఫియా మధ్య ఆదివాసీలు నలిగి పోతున్నారని తెలిపారు ఐటీడీఏ అబివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు స్కీములు నిధులు అందక ఆదివాసి గ్రామాలు విద్య వైద్యం ఉపాధి మరియు మంచినీరు రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ జీవనం గడుపుతున్నారని అవేదన వ్యక్తం చేశారు తక్షణమే నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాలను ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివాసీల హక్కుల కోసం సమస్యలు పరిష్కారం చేయాలని అప్పుడే నాన్ షెడ్యూల్ ఆదివాసిలకు నిజమైన ఆదివాసీ దినోత్సవ మని తెలిపారు దినికి గిరిజనులంతా కలిసికట్టుగా పోరాటాలు చెయ్యాలని పిలుపుని చ్చారు,ఆదివాసీల పై హక్కులపై దాడులు జరుగు తున్నాయని వాటిని ఎప్పటికప్పుడు తిప్పుకొట్టేం దుకు ఆదివాసీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని అన్నారు. సన్యసమ్మ. నరసింహమూర్తి. సిదరి. ఈశ్వరావు. గోట్టూరి. అప్పారావు. కన్నారావు గిరిజనులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పై ఆరోపణలు తగవు



**ఆమదాలవలస, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ పై ఆరోపణలు తగవని జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు తోట రాములు అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గురించి వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. గత కొన్ని రోజుల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ, మీడియా సమావేశాలు పెడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో కక్ష సాధింపు చర్యలకి పాల్పడుతున్నట్లు అసత్య ఆరోపణలు ఎమ్మెల్యే గురించి చేస్తూ, ఇష్టారాజ్యంగా విమర్శలు చేస్తున్నారని, ఇలాంటి విమర్శలు సరికావని తెలియజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పరిపాలన సాగిస్తున్న ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్నారు. మునగవలస గ్రామంలో డీలర్ గురించి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. చట్టపరంగా ఆముదాలవలస ఎమ్మెల్యే ప్రతి సమస్యను ఎదుర్కొంటారని, ఎట్టి పరిస్థితుల్లో కక్ష సాధింపు చర్యలు అనేవి ఉండవని సూచించారు. గత వైకాపా పాలనలోనే కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. పూర్వాపరాలు తెలుసుకొని విమర్శలు చేయాలని అన్నారు. మునగవలసలో ఓసి కేటగిరీకి చెందిన శారద మృతి చెందడంతో ఎస్సీ కులానికి చెందిన ధనలక్ష్మి శారద వారసురాలుగా ప్రకటించుకుని గడిచిన ఐదేళ్లు ఎస్హెచ్ గ్రూపు ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని తెలిపారు. పంపిణీలు జరిగిన అవకతవకులను అధికారులు గుర్తించి ఆమెను తొలగించారని, మరో ఎస్హెచ్ గ్రూపునకు చెందిన సూర్యకుమారికి అధికారులు అందించారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు కూడా పూర్వాపరాలు తెలుసుకొని ఎక్కడనుండి ఎవరికి సంక్రమించిందో వివరాలు తెలుసుకోవాలని దళితులకు ఇబ్బంది కలిగించే విధంగా మాట్లాడడం తగదన్నారు. ఈ సమావేశంలో బన్న అప్పన్న, నవిరి చిన్నారావు, పెంకి రాజశేఖర్, గొల్లపల్లి సింహాద్రి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో బాధితునికి భరోసా..



**పోలాకి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును జలుమూరు మండలం,రావిపాడు గ్రామానికి కింజరాపు సింహాచలం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులు కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి స్థానిక ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేయగా 26218/- ఇరవై ఆరు వేల రెండు వందల పద్దెనిమిది రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజారు అయ్యింది. శుక్రవారం ఆ చెక్కుని బాధితునికి గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు..

## శక్తి యాప్‌తో ప్రతి మహిళకు ఆపద సమయంలో ఆసరా



**జలుమూరు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మండలం కరవంజ ఏపీ మోడల్ పాఠశాలలో శుక్రవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్కలి శక్తి టీం ఇన్చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలోని సభ్యులు యాప్ ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. శక్తి యాప్ ప్రతి మహిళకు భద్రతభరోసా కల్పిస్తుందని, యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్లు ప్రమాద సమయంలో ఆసరాగా నిలబడతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తమ చరవాణిలో శక్తి ఆప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శక్తి యాప్ పనిచేస్తుందని, వివరించారు. రోడ్డు భద్రత విద్య, పోక్షో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి నాయీ బ్రాహ్మణులు పాలిభిషేకం



**కోటబొమ్మాళి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** నాయీ బ్రాహ్మణుల సెల్యూన్ షాపులకు ఉచితంగా 200 యూనిట్లు అందజేస్తున్నట్లు జీవో విడుదల చేయటంతో రాష్ట్ర నాయీబ్రాహ్మణుల సంఘ నాయకులు పిలుపు మేరకు కోటబొమ్మాళి మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణుల కమ్యూనిటి భవనంలో జిల్లా ఉపాధ్యాక్షుడు నౌగాపు నాగరాజు ఆద్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజ రాపు రామ్మోహన్‌నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణులు కనకరాజు, రామారావు, వీరస్వామి, వెంకటరమణ, హరినాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ రేట్లుకే ఎరువుల అమ్మాలి...



**జలుమూరు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మండలంలోని చల్లవానిపేట, జలుమూరు మన గ్రోమోర్ సెంటర్లను స్థానిక ఎమ్మార్వో జే రామారావు అకస్మాత్తుగా శనివారం తనిఖీలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెంటర్లోని విజిట్ చేసి, స్టాకు వెరిఫికేషన్ ను చేసి, రైతులకు ఎటువంటి ఎరువులు సమస్యను తలెత్తకుండా అకస్మాత్తుగా తనిఖీలు తమ సిబ్బందితో నిర్వహించారు. ఎమ్మార్వో జే రామారావు మాట్లాడుతూ ఎమ్మార్పీ రేట్లకే ఎరువులను అమ్మాలని, వి ఏ ఏ లు ఇచ్చిన టోకెన్ ప్రాప్తకు ఆయా రైతులకు ఎరువులను అందజేయవలెను. రైతులకు సరిపడే స్టాకు ఉన్నట్లు తెలిపారు. ఆయనతోపాటు ఆర్ఐ కిరణ్ కుమార్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభగల క్రీడాబృందం “తుంగభద్ర వారియర్స్”

**- శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు. శంకర్**

**- విశాఖలో నేడు ప్రారంభం కానున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్**



**విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ప్రతిభగల క్రీడాబృందం “తుంగభద్ర వారియర్స్” అని, ఎమ్మెల్యే గొండు. శంకర్ అన్నారు. విశాఖ వేధికగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ పోటీలు అంగరంగ వైభోగంగా ప్రారంభంకానున్నాయి. ఇందులో భాగముగా హొటల్ గ్రీన్ పార్క్ లో, మీటింగ్ విత్ గ్రీటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గొండు. శంకర్, పాల్గొని మాట్లాడుతూ తుంగభద్ర వారియర్స్ యాజమాన్య శేషు, నాకు చిరకాల మిత్రుడని, ఈ ఫ్రాంచైజీ లో క్రీడాకారులందరూ ప్రతిభకలవారని, రకరకాల వేదికలలో వీరంతా రాణించి తిరుగులేని విజేతలుగా నిలిచినవారన్నారు. తప్పకుండా ఈ పోటీలలో విజయడంకా మ్రోగిస్తారని, ఆటగాళ్లలు, తుంగభద్ర వారియర్స్ యాజమాన్య సబ్యులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు అధికప్రాధాన్యతనిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, క్రీడా శాఖామాత్యుల సహకారంతో కొత్త తరహా క్రీడలు మొదలవుతున్నాయని, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు ప్రొత్సాహాన్నీ అందిస్తామని, ప్రతీ జిల్లాలో ఒక స్టేడియం నిర్మించే దిశగ ప్రణాళికలు సిద్ధం చేశారని, దేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేక స్థానం సంపాదిస్తుందని, ప్రతీ క్రీడాకారునికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర వారియర్స్ సభ్యులబృందం, యాజమాన్యం, టీడీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఉప సర్పంచ్ కృష్ణ బాబు..



**నరసన్నపేట, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని మఠం వీధి వద్ద సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు. గ్రామపంచాయతీ 15 వ ఆర్థిక సంఘము బేసిక్ ( అన్ - టైడ్ ) నిధులు రూ.1,50,000/ లు తో స్థానిక మఠంవీధిలో సీ.సీ రోడ్డు చిట్టి అప్పయ్య ఇంటి నుండి వారణాసి. నాగేంద్ర ఇంటివరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఉప సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిన సతీష్, గనగల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు వైశ్యరాజు కేశవరాజు, స్థానిక వీధి పెద్దలు ఈగల వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరణ



**భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రావణ మూడవ శుక్రవారం సందర్భంగా భీమునిపట్నంలో మొట్టమొదటిసారిగా శ్రీ అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ చేయుట జరిగినది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వాసవి అష్టకం, మణిద్వీప వర్ణన, లలితా సహస్రనామ పారాయణ చేశారు. అమ్మవారికి సప్త హారతులు రక్షాబంధన్ కార్యక్రమం జరిగినది. 300 రాఖీలు పంచడమైనది. ఈ కార్యక్రమం వంశపారంపర్య అర్చకులు సత్య సాయి శంకర్ శర్మ ఆధ్వర్యంలో జరిగినది. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. పై కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు పూసర్ల శ్రీనివాస్,కార్యదర్శి బొండా బాలాజీ, కోశాధికారి ఉల్లి ఆదినారాయణ మూర్తి, ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు ముమ్మిడిశెట్టి సునీల్, కార్యదర్శి ఉసిరికల విశ్వేశ్వరరావు, కోశాధికారి ఉసిరికల వెంకటేష్ వాసవి ప్రార్థన మందిర సంఘ అధ్యక్షులు కట్టమూరి వెంకన్న బాబు కార్యదర్శి కంచర్ల కామేష్ కోశాధికారి బొండా కిరణ్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు గుగ్గిళ్ళ ప్రవల్లిక, కార్యదర్శి కొత్త విజయ కోశాధికారి సౌమ్య మరియు ఆర్యవైశ్య పెద్దలు పోలిశెట్టి వెంకటేష్, గుగ్గిళ్ళ శేఖర్, గుగ్గిళ్ళ రాజేశ్వరరావు, గుగ్గిళ్ళ రంగనాయకులు, మణికంఠ స్వీట్స్ అధినేత ఆదిమూలం నాగరాజు,పులవర్తి రాము, గుగ్గిళ్ళ క్రిష్ణ శాస్త్రి, కొత్త రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామమైన పూడిమడకలో విషాద ఛాయలు అలుముకున్నాయి



**అచ్యుతాపురం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** సర్పంచ్ చేపల సుహాశినిభర్త చేపల వెంకట రమణ అనారోగ్యం కారణంగా శుక్రవారం వేకువ జామున సుమారు 3 గంటలకు మరణించారు. శుక్రవారం ఆయన చేతుల మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంఘుస్థాపన చేయాల్సి ఉందని గ్రామస్తులన్నారు. గ్రామంలో నిర్మించిన రెండు సచివాలయాలు వాటితో పాటి షెడ్లు, గ్రామ దేవతల ఆలయాభివృద్ధి, వీధి లైట్లు, బీచ్ లో లైట్లు, సులభ్ కాంప్లెక్స్ లు, సిసిరోడ్లు, డ్రైనేజీలు, వీధి కొలాయిలు, పంచాయితీ భవనాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పంచాయితీ నిధులతో పాటు పరిశ్రమల సిఎస్ఆర్ నిధులు సమకూర్చి పంచాయితీని అభివృద్ధిపథంలో నడిపించారన్నారు. వైఎస్ఆర్సిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పూడిమడక చేరుకుని ఆయన పార్థివదేహానికి అంతిమ నివాళిలర్పించారు. ఆయన పవిత్ర ఆత్మ సాంతి కలగాలని భగవంతుని ప్రార్థించి కుటుంబానికి ఎల్లవేళలా వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అరకు పార్మెంట్ పరిశీలకుడు బొడ్డేడ ప్రసాద్ చేపల వెంకట రమణ మృతదేహానికి నివాళిలర్పించారు. ఆయన పవిత్ర ఆత్మ సాంతి కలగాలని ఎమ్పిపి కోన సంధ్యబుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు, జెడ్పిటిసి లాలం రాము, చేపల శ్రీరాములు, చోడిపల్లి దేముడు, ఉమ్మిడి అప్పారావు, ఉమ్మిడి జగన్, పార్టీలకు అతీతంగా నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై ఆయన అంతిమ సంస్కారంలో పాలు పంచుకున్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారికి 3 లక్షలు నోట్లతో అలంకరణ

**భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం సందర్భముగా మూడవ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీపద్మావతి అమ్మవారికి అభిషేకం నిర్వహించి, 3లక్షల రూ. నోట్లతో అలంకరణ చేసి, అనంతరం అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన మహిళా భక్తుల స్వహస్తములతో, ఆలయ అర్చకులు జి. అప్పలాచార్యుల పర్యవేక్షణలో ఘనంగా జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ సంక్షేమ సంఘం సభ్యులు గాడు అప్పల నాయుడు, రేలంగి పెదబాబు, కంటుభుక్త ముత్యాలరావు, గాడు ఆనంద్, మొకర శంకర్,ఉమా తదితరులు సేవలు అందించారు.



## వినూత్న రీతిలో సన్ స్కూల్ విద్యార్థుల రాఖీ పండుగ



**భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** సోదరీ సోదరుల అనుబంధానికి, ప్రేమకు చిహ్నంగా జరుపుకునే రాఖీ పండుగను సన్ స్కూల్ చిన్నారులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తనాలతో తయారుచేసిన రాఖీలను ఉపయోగించి ఈ పండుగను జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పర్యావరణం అనేది చాలా కలుషితంగా మారుతుంది. ఈ పర్యావరణాన్ని మనం పరిరక్షించుకోవాలి అంటే ముఖ్యంగా మొక్కలను నాటుతూ, చెట్లను పెంచాలి. అనే ఉద్దేశంతో ఈ రీతిగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ రాఖీ పండుగను నిర్వహించామని తెలియజేశారు. అనంతరం చిన్నారులందరినీ దీవిస్తూ, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆగస్టు 11న సీజీఆర్ఎఫ్ క్యాంపు కోర్టు

### సీజీఆర్ఎఫ్ ఛైర్ పర్సన్ బి సత్యనారాయణ

**పలాస, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని శ్రీకాకుళం సర్కిల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఆగష్టు 11 న కోర్టు ను కాశీబుగ్గ సెక్షన్ ఆఫీస్ నందు నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి బి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీన పలాస డివిజన్ కాశీబుగ్గ సెక్షన్ కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే క్యాంపు కోర్టులో వినియోగదారులు పాల్గోవచ్చన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై వినియోగదారులు తమ ఫిర్యాదులను నేరుగా సీజీఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అదేవిధంగా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయానికి కూడా నేరుగా గానీ, లిఖిత పూర్వకంగాగానీ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల నుంచి వచ్చిన కేసుల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సదస్సుల్లో ఛైర్ పర్సన్ బి సత్యనారాయణతో పాటు సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్ రాజబాబు, ఎస్ సుబ్బారావు, ఎన్ మురళీకృష్ణ పాల్గొంటారని తెలిపారు.

## ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబుకు ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



**కశింకోట, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు కు కశింకోట మండలంలో తాళ్లపాలెంలో బిజెపి సీనియర్ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. పాయకరావుపేట నియోజకవర్గం వేంపాడు వద్ద భారతి కన్వెన్షన్ హాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బయలుదేరి వెళుతుండగా తాళ్లపాలెంలో కొంతసేపు ఆగి బిజెపి నాయకులు కార్యకర్తలతో ముచ్చటించారు. బిజెపి నాయకులు పొన్నగంట అప్పారావుకు చెందిన రన్వే హోటల్లో హరిబాబును సాలువ కప్పి సత్కరించారు. అనంతరం హరిబాబు కార్యకర్తలతో మాట్లాడుతూ బిజెపిని గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థలో మహా అన్నదానం...



**విశాఖపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** అన్నిదానాల కంటే అన్నదానం గొప్పదని ప్రముఖ సంఘ సేవకులు గోడి నరసింహాచారి అన్నారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వన్ టౌన్ లోని స్వామి వివేకానంద సంస్థ ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య అన్నదానమే లక్ష్యంగా నిరుపేదల ఆకలి తీరుస్తున్న స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు. ఎంత ఇచ్చిన ఇక చాలు అనే మాట ఏ దానం స్వీకరించిన వారిలో కూడా ఉండదన్నారు. కానీ అన్నదానం విషయంలో కడుపునిండ గానే ఇకచాలు అంటూ తృప్తి పడతానన్నారు. ఎదుటివారి ఆకలి తీరి తృప్తి పడితే .. అన్నదానం చేసిన వారికి దేవతల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఇటువంటి అన్నదాన కార్యక్రమాలకు అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించాలని ఈ సందర్భంగా గోడి నరసింహాచారి పిలుపునిచ్చారు. అలాగే కేవలం అన్నదానమే కాకుండా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రత పూజలు



**హిరమండలం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** శ్రావణ మాసం రెండో శుక్రవారం , వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.స్థానిక పెద్ద కోరాడ నీలమణి దుర్గమ్మ ఆలయం, మహా లక్ష్మి దేవి ఆలయం, చిన్న కోరాడ జంక్షన్ లోని అభయాంజనేయ ఆలయం, అంగూరు వీధిలో వెలసిన శ్రీ రమాసత్యనారాయణ స్వామి ఆలయం, న్యూ బ్యారేజి సెంటర్ వద్ద శ్రీ సంతోషి మాతా ఆలయం లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి,కుంకుమార్చనలు చేశారు. ముత్తైదువులు నోములు చెల్లించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు ఇళ్లలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.

## రాఖీ సందడి....



**హిరమండలం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతిరూపమైన రాఖీ పండుగ ఈ నెల 9 వ తేదీన కావడంతో హిరమండలం లోని రాఖీ విక్రయ దుకాణాలు 8 వ తేదీ శుక్రవారం కళకళలాడాయి. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు చిన్నారులు, యువతులు, మహిళలు రాఖీ దుకాణాల వద్దకు తరలివచ్చి రాఖీలను కొనుగోలు చేయడంతో సందడి నెలకొంది.

## వైభవంగా శ్రీ సంతోషి మాతా శోభా యాత్ర



**సారవకోట, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** మండలం గొర్రెబంద గ్రామంలో కొలువైన శ్రీ సంతోషిమాత శోభాయాత్ర శుక్రవారం వైభవంగా జరిగింది. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని, వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వరలక్ష్మి దేవి వ్రతాలు ఘనంగా జరిపారు. ఆలయ అర్చకులు సారవకోట సోమేశ్వరరావు భక్తులచే కుంకుమ పూజలు నిత్య పూజలు విశేష పూజలు జరిపించారు. తదుపరి సాయంత్రం గొర్రె బంధ సారవకోట గ్రామాల్లో సంతోషిమాత ఉత్సవ విగ్రహాన్ని, నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి కలిసే తలపై పెట్టుకొని శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. సారవకోట మండలం చీడిపూడి గ్రామం లో కొలువైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వరలక్ష్మి దేవి వ్రతం పరిష్కరించుకొని శుక్రవారం కుంకుమ పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు పీసపాటి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో కుంకుమ పూజలు జరిపించారు. అలాగే అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పలువురు భక్తులు అమ్మవారికి విశేష పూజలను చేశారు. మండలంలో పలువురు భక్తులు తమ ఇళ్ల వద్దనే వరలక్ష్మి దేవి వ్రతాలను జరిపారు.

# భూమన అభినయ్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోండి

### ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేసిన జిల్లా దేశం పార్టీ అధ్యక్షులు కలమట



**కొత్తూరు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్భూమన కరుణాకరరెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకట రమణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కొత్తూరు శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ భూమన అభినయ్ రెడ్డి కార్యాలయం లో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడ్ని బంధించి దారుణంగా కొట్టి హింసించడమే కాకుండా ఆ దారుణ ఘటన ను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసి బాధితులను భయ భ్రాంతులకు గురిచేస్తూ పైచాచికత్వ ఆనంద పొందుతున్నారని ఆయన విమర్శించారు.తిరుపతి పవిత్ర మైన పుణ్యక్షేత్రం లో ఇటువంటి దారుణమైనఘటనలను చేపట్టి పుణ్య క్షేత్ర పవిత్రను అపవిత్రం చేసేందుకు ఇటువంటి సంఘటన లు చేవడుతున్నారని ఆయన విమర్శించారు.అధికారంలో ఉన్నప్పుడు చేసిన దౌర్జన్యాలు, అధికారం కోల్పోయినప్పుడు కూడ కొనసాగిస్తూ ప్రజలను భయ భ్రాంతులు పెట్టి వైసీపీ తన దాష్టికాన్ని కొనసాగిస్తుందని అన్నారు.వైకాపా అధికారంలో ఉన్నప్పుడు దళితులను ఎన్నో చిత్ర హింసలకు గురిచేసిందన్నారు. వైకాపా ఎమ్మెల్సీ దళిత కారు డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటన కలమట గుర్తు చేశారు. అదేవిధంగా కరోనా సమయంలో దళిత డాక్టర్ మాస్క్ అడిగినందుకు నడిరోడ్డు పై హింసించి గుండు కొట్టించి ఇబ్బందులు గురిచేసి ఆయన చనిపోయేలా చేశారని అన్నారు.రౌడీజీయం చేస్తే కూటమి ప్రభుత్వం ఎవరినీ విడిచి పెట్టే ప్రసక్తి లేదని, రౌడీజీయం మాటున అక్రమాలు చేస్తే సహించేది లేదన్నారు. కర్యాలయంలో అతి కిరాతంగా చిత్రహింసలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం జరిగేలా చేస్తామన్నారు.వైకాపా అధికారంలో ఉన్నప్పుడు చేసినట్లే ఇప్పుడు చేస్తామంటే చూస్తూ ఊరు కొనే ప్రసక్తి లేదన్నారు. మీడియా సమావేశంలో కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు, గండికోట త్రినాధరావు, ఎద్దు శ్రీనివాసరావు, పెద్దిన అమర్నాద్, చోడవరపు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతగల ఖాదీకి ప్రసిద్ధి “సిక్కోలు”

**- చేనేత నైపుణ్యాలను వెలికితీసి, సహకారం అందిస్తాం**

**- లయన్ డా. పైడి. సింధూర**



**శ్రీకాకుళం, ఆగస్ట్ 8, మేజర్‌న్యూస్:** నాణ్యతగల ఖాదీకి ప్రసిద్ధి శ్రీకాకుళం (సిక్కోలు) అని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు లయన్ డా.పైడి.సింధూర అన్నారు. మండలం అక్కులపేట గ్రామంలో చేనేత కుటుంబాలను కలిసి, వాటి ప్రాముఖ్యత వివరాలను, వస్త్రాలు నేసే విధివిధానాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకాకుళంలోని “చేనేత” ఖాదీకి దేశవ్యాప్తంగా మంచి పేరుందని, శ్రీకాకుళం అధిక నాణ్యత గల ఖాదీకి ప్రసిద్ధి చెందిందని గుర్తుచేశారు. శ్రీకాకుళం చేతితో వడికి, నేసిన ఖాదీకి జాతీయ గుర్తింపును పొందిందని, ఇక్కడ ఉత్పత్తి చేయబడిన ఖాదీని మహాత్మా గాంధీ స్వయంగా ఆదరించారన్నారు. చేనేత నైపుణ్యాలను వెలికితీసి, వారికి అవసరమైన సహకారం అందిస్తామని, యువతలో అవగాహనపెంచి, ఖద్దర్ ప్రాముఖ్యతను, జిల్లా ఖ్యాతిని దేశ నలుమూలలకు విస్తరింప జేయటంలో భాగమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖవైద్యులు డా.మాలతి, కార్యదర్శి టీ.రామ్ గోపాల్, డైరెక్టర్ మాధురి,సభ్యులు శ్రీనివాసరావు,ఎన్. రేణుక లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమదాలవలస ట్రెసరర్ పొన్నాడ రోషిణి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## రైతులకు సక్రమంగా ఎరువులు పంపిణీ చేయాలి



**ఆమదాలవలస, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు ఎరువులను సక్రమంగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలియజేశారు. ఆమదాలవలస పట్టణ సమీపంలో ఎరువుల గోదాంలో నిల్వలను శుక్రవారం పరిశీలించారు. ఏఎంసీ గోదాంలో ఉంచిన నిల్వలు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఎంసీ గోదాంలో సుమారు 400 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ శుక్రవారం తరలించాలని రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సెలవులను చూడకుండా వారికి అందించాలని ఆదేశించారు. మూడు రోజుల క్రితం రైల్వే గూడ్స్ గోదాం ద్వారా ప్రైవేటు డీలర్లకు ఎరువులను తరలించిన వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే రేఖ ద్వారా వచ్చిన మొత్తం ఎరువులు ఎన్ని టన్నులు ఏ రిటైలర్ కు ఎంత అందించారు పూర్తి వివరాలు వ్యవసాయ అధికారులు తక్షణమే అందించాలన్నారు. రిటైలర్ డీలర్ కు ఏ షాప్ కు ఎంత మొత్తంలో ఎరువులను అందించారు అన్న విషయం తక్షణమే సేకరించి అందించాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజులుగా 400 మెట్రిక్ టన్నులు ఎరువులను ఏఎంసీ గోదాంలో నిల్వంచటంలో కారణాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వాటిని ఆర్ఎస్కే లకు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో డి ఏ ఓ త్రినాధ స్వామి, మార్క్ ఫెడ్ డిఎం రమణి, ఎమ్మార్వో రాంబాబు, ఏవో మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తోట నగేష్ జన్మదిన వేడుకలు



**పాయకరావుపేట, ఆగస్ట్ 8, మేజర్‌న్యూస్:** జనసేన సీనియర్ నాయకులు,జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం పాయకరావుపేటలో ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు,గ్రామ పెద్దలు,మహిళలు, అధికారులు,తోట నగేష్ అభిమానులు జన్మదిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని పూల దండలు,గజమాలలు,పూల బొకేలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడు తోట నగేష్ భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయంగా ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఆయన జన్మదినం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలతో పాటు పాయకరావుపేట దుర్గాలమ్మ చెట్టు వద్ద భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.వేల సంఖ్యలో జనాలు అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలు బాబు,సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్,గూటూరు శ్రీను,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,దేవవరపు కళ్యాణ్,జూరెడ్డి ప్రసాద్,నారపురెడ్డి పద్మావతి,గొల్లపల్లి నాగు,గొంతిన అనిల్,కర్రి శ్రీను,కర్రి బాబురావు,పెదిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ వీధి నాటికల గోడ పత్రిక ఆవిష్కరణ




**విశాఖపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలు ఆధారంగా నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ నగరంలో రెండు రోజులపాటు నిర్వహించే వీధి నాటిక గోడ పత్రికను ఈస్ట్ ఏసీపీ కె. లక్షణ మూర్తి ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత, దర్శకులు దండు నాగేశ్వరరావు రాసిన ముళ్ళ తీగలు నాటికను ప్రముఖ నటుడు, దర్శకుడు నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు నవరస మూర్తి దర్శకత్వం వహించారు. తొమ్మిదవ తేదీ శనివారం సాయంత్రం బీచ్ రోడ్ లోని వైఎంసిఏ ఎదురుగా గల ప్రాంగణంలో, పదవ తేదీ ఆదివారం సాయంత్రం రామకృష్ణ బీచ్ వద్ద ఈ నాటికను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు జరిగే విధానం, ప్రజలు మోసపోతున్న తీరు, ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి అనేది ఈ నాటిక స్పష్టం చేస్తుందని నవరస మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం తన చాంబర్ లో గోడ పత్రిక ఆవిష్కరించిన ఏసిపి లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి మోసానికి గురైన వెంటనే పోలీసులు తెలియజేసి నష్ట నివారణ తగ్గించుకోవచ్చునని అని పిలుపునిచ్చారు. ఇన్స్పెక్టర్ పి. పైడయ్య మాట్లాడుతూ చక్కని అంశాన్ని వీధి నాటిక రూపంలో దండు నాగేశ్వరరావు, నవరస మూర్తి తీసుకువచ్చారని అన్నారు. వారికి పోలీసు తరపున శుభాకాంక్షలు చెప్పారు. ప్రజలను జాగృతి పరచడంలో నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నటీ నటులు పాల్గొన్నారు.

## కుళాయి పైప్ లైన్లు పరిశీలన - దేవి చంద్ర



**మునగపాక, ఆగష్టు 9, మేజర్ న్యూస్:** మూలపేట పంచాయతీ గంగాదేవిపేట గ్రామంలో జలజీవన మిషన్ పథకంలో 43 లక్షల వ్యయంతో గంగాదేవిపేటలో 20వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంకును నిర్మించడం జరిగినది ప్రతి ఇంటింటికి గ్రామమంతా కొళాయిలు వేయడం జరిగినది పైపులు లైన్ కొరకు రోడ్డు కట్ చేసిన దగ్గర శుక్రవారం కాంక్రీట్ వేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ మొల్లేటి దేవిచంద్ర పాల సంఘ అధ్యక్షులు సమ్మెంగ భాస్కరరావు పరిశీలించడం జరిగినది. దీంతో వాటర్ ట్యాంక్ పనులు అన్ని పూర్తయిన గనుక అతి త్వరలో శాసనసభ్యులు సుందరపువిజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నది.

## స్పీకర్ ఇంట శ్రావణ వరలక్ష్మి వ్రత పూజలు

### తెలుగు రాష్ట్రాల ప్రజలకు వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగ శ్రావణ శుక్రవారం శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంట శ్రావణ శోభ సంతరించుకుంది. ఆయన సతీమణి పద్మావతి, చిన్న కుమారుడు రాజేష్, కోడలు దివ్య రాజేష్ లతో కలసి ఆయన వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి దేవి కు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. సంప్రదాయాల ప్రకారం ప్రత్యేకమైన వేదికపై కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి దేవిని పూజించారు. మహిళలకు పసుపు, కుంకుమలు, తాంబూలాలు, ప్రసాదం అందజేశారు. వ్రతానికి హాజరైన ప్రతి మహిళకు వ్యక్తిగతంగా శుభాకాంక్షలు అందజేసి, వరలక్ష్మి వ్రతం మహిళలకు శుభదాయకమైనదిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్పీకర్ వరలక్ష్మి వ్రతం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రేపే రాఖీ పండుగ అన్నలు తమ్ముళ్ల డబ్బులు రెడీనా..

**అచ్యుతాపురం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** తెలుగు రాష్ట్రాల్లో రేపే రాఖీ పండుగ సందర్భంగా అచ్యుతాపురం జంక్షన్ లో మహేష్ తో నిండిపోయిన రాఖీ షాపులు కితకిట ఆడుతున్నాయి. అక్క చెల్లెల్లు ను సంతోషపరిచేందుకు సోదరులు గిఫ్ట్ షాపులు చుట్టూ తిరిగేస్తున్నారు మరికొందరు డబ్బులు రెడీ చేసుకుంటున్నా రు అతని సోదరీమణుల్లో సోదరులు తమకు ఎలాంటి సర్ప్రైజ్ గిఫ్ట్ లు ఇస్తారని ఉత్కం ఆడుకుంది ఇవన్నీ పక్కన పెడితే తమ ప్రియమైన సోదరులకు రాఖీ కట్టేందుకు ఆడపడుచులు సభ్యులు బయలుదేరుతున్నారు అన్నలు తమ్ముళ్లు నేను సిద్ధంగా ఉన్నాం మీకు రాఖీ లు కట్టడానికి మీరు సిద్ధమేనా అంటున్నా ఆడపడుచులు.

## ఇందలి వెంకటరమణ కుమారుడిని పరామర్శించిన పంచకర్ల వెంకటేశ్వర రావు



**సబ్బవరం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం అజనగిరి గ్రామం జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇందల వెంకటరమణ కుమారుడికి యాక్సిడెంట్ అయిందని తెలుసుకొని పరామర్శించడానికి వెళ్లిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు.అలాగే టెక్కలిపాలెం పంచాయితీ నాయనమ్మపాలెం గ్రామం జనసైనికుడు గవర నాయుడు బాబు కూడా యాక్సిడెంట్ లో గాయపడిన విషయం తెలుసుకొని పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

### రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025లో

## కీర్తిలాల్స్‌కి ప్రత్యేక అవార్డ్




**విశాఖపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్:** ప్రముఖ వజ్రాభరణాల సంస్థ కీర్తిలాల్స్ కి రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025 లో ప్రత్యేక అవార్డ్ లభించింది. ఈ మేరకు జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంవత్సరపు సహజ వజ్ర చెవిపోగులు (నేచురల్ డైమండ్ ఇయర్ రింగ్స్ ఆఫ్ ది ఇయర్) అవార్డును అతిధులైన ప్రమోద్ మెహతా, పులికిట్ మెహతా చేతుల మీదుగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యువెలరీ రంగంలో ప్రతిష్టాత్మకంగా పేరుగాంచిన రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డులలో 2025 లో సహజ డైమండ్ చెవిరింగుల విభాగంలో అవార్డు లభించడం ప్రత్యేక గుర్తింపుగా చెప్పారు. భారతదేశం యొక్క ప్రధాన ఆభరణాల బ్రాండ్స్ గా కీర్తిలాల్స్ కి జరిగిన సత్కారం అన్నారు. ఈ గుర్తింపు ఆభరణాల హస్తకళ, ఆవిష్కరణలలో రాణించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుందన్నారు. కీర్తిలాల్స్ అభిరుచి మరియు హస్తకళకు గుర్తింపు పొందడం ఈ అవార్డు తో తమ బృందం యొక్క కృషి దూర దృష్టికి నిదర్శనం అని, తమ కస్టమర్లు ఇష్టపడే మరియు విశ్వసించే సున్నితమైన ఆభరణాలను సృష్టించడం కొనసాగించడానికి తాము పునరంకితమవుతామని చెప్పారు. ఈ రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆభరణాల పరిశ్రమ నాయకులు, డిజైనర్లు మరియు చేతివృత్తుల వారు పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం కుంకుమ పూజలు, అభిషేకాలు



**పూసపాటిరేగ, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** మండలంలోని పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. వేకువ జాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు.. కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో ఉన్న కాళికాదేవి అమ్మవారికి ప్రధాన అర్చకులు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పంచామృతాలతో కూడిన అభిషేకాలతో పాటు కుంకుమార్చన పూజలను నిర్వహించారు. అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించడంతోపాటు అమ్మవారికి కనకధారా స్తోత్రం తో పాటు దేవీ ఖడ్గమాలను నిర్వహించారు. అదే విధంగా పూసపాటిరేగ సంతోషిమాత ఆలయంలో మూడవ శ్రావణ శుక్రవారం వ్రత పూజలు ఘనంగా జరిగాయి. అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు లలితా సహస్రనామాలను కూడా మహిళలు భక్తిపారవస్యంతో నిర్వహించారు. కుమిలి అనిమిష భగవాన్ ప్రాంగణంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి భక్తులు పెద్దఎత్తిన ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుంకుమ పూజలతో పాటు అమ్మవారికి దేవి ఖడ్గమాలను నిర్వహించారు. పురాతన కోదాడలో ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రావణమాసపు వ్రత మహత్యాన్ని ప్రధాన అర్చకులు నాగరాజ్ శర్మ భక్తులకు వివరించారు. కుంకుమార్చన పూజలతో పాటు దేవి ఖడ్గమాలను కూడా నిర్వహించడంతోపాటు భక్తులకు తీర్థప్రసాదాలను కూడా అందజేశారు.

## అనుబంధానికి ప్రతీక రాఖీ పూర్ణిమ: మజ్జి



**విజయనగరం, ఆగస్ట్ 8 , మేజర్ న్యూస్:** అన్నా చెల్లెల్లు, అక్క తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పూర్ణిమ అని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, వైకాపా జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జి మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోదరీమణులు సోదరుల ముంజేతికి కట్టే రక్షా బంధనం, వారి కష్ట సుఖాల్లో తోడుగా నిలిచి రక్షణ ఇస్తుందన్న నమ్మకం ఉందని తెలిపారు. రాఖీ పండగ సందర్భంగా అక్కాచెల్లెమ్మలకు ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మీరు కట్టే ప్రతి రాఖీతో అనుబంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన రోజు తోబుట్టువులు అందరికీ ప్రేమ, సంతోషం, అంతులేని ఆనందాన్ని ఇవ్వాలకి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. రక్షా బంధన్ అనేది కుటుంబ సంబంధాల ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుందని, ఈ పండుగను ప్రతీ కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కుటుంబాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో, మరియు సమాజంలో సామరస్యం, ప్రేమ, ఐక్యతను ప్రోత్సహించడంలో ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని శ్రీనివాసరావు తెలిపారు.

## మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్ మృతి



**రామభద్రపురం, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఆరికతోట పరిధిలో మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి నాయుడు వలస పంచాయతీ మధుర కొండపాలవలస చెందిన లెంక ధనంజయ 33 సంవత్సరాలు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు రోజువారి లాగే ట్రాక్టర్ తోలడానికి వెళ్లిపోయి అదే మండలం ఆరికతోట గ్రామం పొలములో మొక్కజొన్న రెండు లోడీలు పెరిగాడు మూడో లోడి కు వెళ్లకుండా ఫలములో ట్రాక్టర్ వదిలేసి చెట్టు నీడకు వెళ్దామని ఉద్దేశంతో అక్కడికి కొద్ది దూరంలో ఉన్న నీలగిరి తోటలోకి వెళుతుండగా తోటలో గతంలో నరికిన చెట్లు మొదలును తన్నుకొని కంకర రోడ్లో బోర్ల పడిపోయాడు ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎండ వేడి ఎక్కువగా ఉండడంతో వెంటనే సహచర్యులు అందక మృతి చెందారు తన ఇంటికి రాతిరి రాకపోవడంతో ధనంజయ కుటుంబ సభ్యులు వెతికారు మద్యం తాగి అలవాటు ఉండడంతో ఏదో టైం లో ఇంటికి వస్తాడని ఉద్దేశంతో అలా వదిలేశారు అనుకున్నారు ట్రాక్టర్ వానర్ కూడా వెతికి తన ట్రాక్టర్ను తీసుకువెళ్లిపోయారు ఉదయం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ట్రాక్టర్ వదిలివేసిన పరిశీరలో మళ్లీ వెతకారు ఆయన కనిపించకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లిపోతున్నా సమయంలో ఆరి తోట గ్రామానికి చెందిన రైతు గడ్డిమోపు పట్టుకొని కనిపించిన నీలగిరి తోటలో ఎవరో పడి ఉన్నారని చెప్పారు దీంతో కుటుంబ సభ్యులు వెళ్లి అప్పటికి మృతిచెంది ఉన్న దానం చేయను చూసి అవాక్ అయ్యారు బోర్ల పడి ఉన్న మృతదేహం మొహంపై రక్తమార్కులు ఉండడం చూసి ఎలా మృతిచింది ఉంటాడు ఎవరైనా చంపేసి పడేశారా మృతుడికి ఎవరికైనా శత్రువులు లేరని ఆలోచించి అనుమానంస్పద మృతిగా భావించి పోలీసులకు సమాచారం అందించారు వెంటనే ఎస్సై వి ప్రసాద్ రావు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు

## మత్తుపదార్థాలు,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

### ఎస్ఐ పట్నాన రమేష్ నాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 8 ,మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాల దుష్ప్ర భావాలు మరియు సైబర్ సైబర్ నేరాల వల్ల కలిగే అనర్థాలు మహి ళల రక్షణ కొరకు తీసుకునే చర్యలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిం చడం జరుగుతుందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పట్నాన రమేష్ నాయుడు వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు సైబర్ నేరాల వల్ల కలిగే అనర్థా లు మహిళల రక్షణ కోసం తీసుకునే చర్యలు గురించి విద్యార్థులకు అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మత్తు పదార్థాలు వినియోగం వలన కలిగే నష్టాలు మరియు సైబర్ నేరాలపై విద్యా ర్థులకు వివరించారు.అనంతరం ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులను జ్ఞాన వంతులుగా మరియు మరింత సురక్షితంగా చేయడమే ఈకార్యక్రమం యొక్క ఉద్దేశమని పేర్కొన్నారు.అదేవిధంగా మహిళల రక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే శక్తి యాప్ గురించి తెలియజేయడంతో పాటు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశముపై వివరించడం జరుగు తుందన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యం లో మత్తుపదార్థాలు సైబర్ క్రైమ్ మహిళల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన శక్తి యాప్ పైమూడు అంశా లపై విస్తృతంగా అవగాహన కల్పిం చేందుకు చర్యలు చేపడుతున్నామ న్నారు.మత్తు పదార్థాల వినియోగం ప్రపంచానికి పెను సవాల్ గా మారిం దని ప్రస్తుత సమాజంలో నేరాలు పరంగా ఈమధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్న కేసుల్లో మాదిగ ద్రవ్యాలు, సైబర్ నేరాల కేసులు గణనీయంగా పెరిగిపోయాయని వెల్లడించారు.ముఖ్యంగా యువత సరైనటువంటి మార్గంలో పడకుండా ఎక్కడైనా తప్పు త్రోవ పడినట్లయితే అది మీయొక్క వ్యక్తిగత నష్టమే కాకుండా సమాజానికి కూడా చెడు జరుగుతుందని ఉద్దేశంతో ఈకార్య క్రమము విద్యార్థులను ఉద్దేశించి నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఐ రమేష్ నాయుడు చెప్పారు.గతం లో నగదు రూపేనా లావా దేవీలు జరిగేవని నగదును మనము అనేక రకాలుగా భద్రపరుచుకునే వాళ్ళ మని ఒకవేళ అవి దొంగతనానికి గురైతే దొంగలను పట్టుకోవడం రికవరీ చేయడం అయ్యేవని అయితే ప్రస్తుతం అందరం డిజిటల్ రంగంలో జీవనం సాగిస్తున్నామని, మనకు తెలియకుండానే మనం దాచుకున్న కష్టార్జితం కోల్పోతున్నామని, వాటిని కనిపెట్టడం కూడా కష్టతరం అవు తుందన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళా శాల ప్రిన్సిపాల్ రజిని, మహిళా పోలీస్ కానిస్టేబుల్ శ్రీలక్ష్మి తదితరు లు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆనందపురం, ఆగస్టు 8, మేజర్న్యూస్:** మండలం గండిగుండం జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం 6 గంటలకు జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గండిగుండం గ్రామానికి చెందిన మధుపాడ రాము ( 66) ఎప్పటిలాగే ఈరోజు ఉదయం కూడా పాలు తీసుకొని జాతీయ రహదారిపై రోడ్డు దాటే క్రమంలో పెందుర్తి నుండి ఆనందపురం వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో రాము అక్కడికక్కడే మృతి చెందాడు బాడీని పోస్టార్టం పంపించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హాఫ్ సారీ కార్యక్రమంలో సిరమ్మ



**విజయనగరం టౌన్, ఆగస్టు 8, మేజర్ న్యూస్ :** శుక్రవారం నగరపాలక సంస్థ విశాఖపట్నం లో రాకోల్ హెూటల్ నందు పద్మనాభం అనిల్ , అంజలి ల కుమార్తె కాత్యాయని హాఫ్ సారీ కార్యక్రమం లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సీ.పి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొని కాత్యాయనిని ఆశీర్వదిస్తూ చీర, రవిక, పసుపు, కుంకుమలు అందించారు. ఈ కార్యక్రమం లో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వంగర తాహసిల్దార్ సస్పెన్షన్

### విచారణకు ఆదేశించిన కలెక్టర్ అంబేద్కర్

**విజయనగరం, ఆగస్ట 8 , మేజర్ న్యూస్ :** వంగర ఇన్చార్జి తాహసిల్దార్ గా విధులను నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ హెచ్. రమణారావును జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై విచారణకు ఆదేశించారు. రమణారావు విధి నిర్వహణలో ఉంటూ కార్యాలయంలోనే మద్యం సేవించినట్లు వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ ఆదేశాలను జారీ చేశారు. వంగర మండలానికి ఇన్చార్జి తాహసిల్దారుగా రాజాం తాహసిల్దార్ కు అదనపు బాధ్యతలను అప్పగించారు. అదేవిధంగా ఈ వ్యవహారం పై విచారణాధికారిగా కేఆర్ఆర్సి ఎస్డిసి మురళిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారు.

## ప్రధాన మురుగునీటి కాలువ కాజేశారు



**నరసన్నపేట, ఆగస్టు 8, మేజర్న్యూస్:** నరసన్నపేట పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్రధాన కాలువను వ్యాపారులు ఆక్రమణలతో కాజేశారు. పల్లి పేట కూడలి మొదలుకొని ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఈ పరిస్థితి కనిపిస్తుంది. ఇటీవల గ్రామ పంచాయతీ నిధులతో రోడ్ల ఆక్రమణలపై చేపట్టిన ఆపరేషన్ ముగిసిన కొద్ది రోజులకే మళ్లీ యధాస్థితికి పరిస్థితి వచ్చింది. ప్రధాన మురుగునీటి కాలువ మూసి, దాని మీదే వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ సగం వరకు రోడ్డు ఆక్రమిస్తున్నారు. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. కాలువల దాటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై గ్రామపంచాయతీ అపరాధ రుసుములు వసూలు చేస్తే సమస్యలో కొంతవరకు మార్పు కనిపించవచ్చునని పట్టణవాసులు వ్యాఖ్యానిస్తున్నారు. కనీసం వర్షం నీరు ప్రవహించడానికి కూడా కాలువలు కనిపించడం లేదు. కాలువల నిండా వ్యర్థ పదార్థాలు నిండిపోయి ఉన్నాయి. వాటిని చక్కదిద్దేందుకు కూడా సిబ్బందికి అవకాశం లేకపోవడంతో మురుగునీరు వర్షం నీరు చాలా ప్రాంతాలలో నిలువ ఏర్పడుతుంది. ఆక్రమణలపై మరోసారి పంచాయతీ జోక్యాం చేసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..